# ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం రాఖీ

రాఖీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ మాలోత్ కవిత



16వ పేజీలో...



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శనివారం 13, ఆగష్టు 2022 | 16 పేజీలు


# ఎక్కడైనా... ఎప్పుడైనా

## వాహన రిజిస్ట్రేషన్లు ఇక సులభతరం

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

రాష్ట్ర రవాణాశాఖ డిజిటల్ దిశగా వేగంగా అడుగులు వేస్తుంది. కార్యాలయానికి రాకుండానే ఎక్కడైనా.. ఎప్పుడైనా వాహన కొనుగోళ్ల బదిలీ ప్రక్రియ జరిగేలా ఆశాఖ ఈసేవలను త్వరలో అందుబాటులోకి తేబోతుంది. ఇప్పటి వరకు వాహన యాజమాన్యం బదిలీ ప్రక్రియ మాన్యువల్ పద్ధతిలో జరుగుతుండగా వాహనదారులు సంబంధిత వెబ్‌సైట్‌లో స్లాట్ బుక్ చేసుకుని ఫీజు చెల్లించి పత్రాలతో కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇక నుండి వాహన యజమాని తన పేరును వేరొకరికి బదిలీ చేయాలంటే ఆన్‌లైన్‌లోనే సునాయాసంగా బదిలీ చేసేందుకు ఆన్‌లైన్‌లో ఏర్పాట్లు చేయనుంది. రవాణా శాఖ మొత్తం 59 సేవల్లో 17 సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చింది. అదే విధంగా యాజమాన్య బదిలీ సేవని కూడా ఆన్‌లైన్‌లో చేర్చి ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందిని వాహనదారులకు, సిబ్బందికి పనిభారాన్ని తగ్గించనుంది. దీనికి సంబంధించిన క్షేత్రస్థాయి పరీక్షలను జరిపిన పిదప కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవతూ వస్తుందని లేదంటే ఈపాటికే అందుబాటులోకి వచ్చేదని రవాణాశాఖ అధికారులు అంటున్నారు.

వాహన రిజిస్ట్రేషన్లు ఇక సులభతరం

డిజిటల్ దిశగా రవాణాశాఖ అడుగులు

కార్యాలయానికి రాకుండానే వాహన బదిలీలు

టి-యాప్‌ద్వారా మరిన్ని సేవలు

త్వరలో అందుబాటులోకి డిజిటల్ సేవలు




2 లో..

# స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి



- మంత్రి ఎర్రబెల్లితో చర్చించిన కవిత

2 లో..

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:** స్థానిక సంస్థలను అభివృద్ధి చేయటానికి నిధులు కేటాయించే విషయంలో శుక్రవారం నిజామాబాద్, కామారెడ్డి ఎమ్మెల్సీ కవిత రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే స్థానిక గ్రామ పంచాయితీలు బలోపేతం కావాలని వాటికి కావాల్సిన నిధులు సమకూర్చాలన్నారు.

## దళితుల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా

# దళిత బంధు పథకం

వరంగల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు ఆరూరి రమేష్



9 లో..

## పరిశ్రమల స్థాపనకు

# ఔత్సాహకులను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** పరిశ్రమల స్థాపనకు ఔత్సాహకులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటి 13వ టిఎస్ ఐపాస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.



16వ పేజీలో...

# ఎక్కడైనా... ఎప్పుడైనా

మొదటి పేజీ తరువాయి

ఆర్టీఏ సేవల్లో ఎంతో ముఖ్యమైన విషయం యాజమాన్య బదిలీ. ఇది కీలకమైనది. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఈ ప్రక్రియ అమలైందంటే దుర్వినియోగం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్న అంశం ఈ యాజమాన్య బదిలీ ప్రక్రియ. ఎంతో కీలకమైన ఈ సేవను ఆర్టీఏ ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేయటమే సాహసం అనుకుంటుంటే దాన్ని ఎక్కడైనా, ఎప్పుడైనా అనే పద్ధతిలో టీ-యాప్ ఫోలియో ద్వారా అందించనుండటం గమనార్హం. ఆన్‌లైన్‌లో ఈ సేవ అందుబాటులోకి వస్తే వాహనాన్ని వేరొకరికి అమ్మే వ్యక్తి, కొనుక్కునే వ్యక్తి ఇద్దరూ కార్యాలయానికి రాకుండానే వాహన బదిలీని చేసుకోవచ్చు. దీనికి మొదట వాహనాన్ని అమ్మిన వ్యక్తి టీ-యాప్ ఫోలియోలోకి వెళ్లి వాహన యాజమాన్య బదిలీ అనే సేవను సెలక్ట్ చేసి వాహన నెంబర్, అతని వివరాలతో పాటు ఎవరికైతే అమ్ముతున్నాడో వాహనం కొనుక్కునే వారి పేరు, చిరునామా ఎంటర్ చేయాలి. అనంతరం అమ్మినవ్యక్తి సెల్ఫీ ఫొటో ద్వారా సర్వర్‌లోని అతని వివరాలతో సరిపోల్చి చూసుకుంటారు. అంతా కరెక్ట్‌గా ఉంటే ఐడీ నెంబర్ జనరేట్ అవుతుంది. ఆ ఐడీ నెంబర్‌ను కొనుగోలుదారుడికి ఇవ్వాలి. కొనుగోలుదారుడు టీ-యాప్‌లోకి వెళ్లి ట్రాన్స్ ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్ సర్వీస్‌ను క్లిక్ చేయడంతో అప్పటికే జనరేట్ చేసిన నెంబర్‌ను నమోదు చేయాలి. ఆ తర్వాత బండి కొంటున్న వ్యక్తికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ఎల్ఆర్, ఆర్సీ వివరాలను పొందుపరచాలి లేని పక్షంలో ఆధార్ వివరాలు ఇవ్వాలి. అనంతరం ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్, చిరునామా వివరాల తర్వాత ఫీజు చెల్లించమంటుంది. అనంతరం కొనుగోలు దారుడి వివరాలు ఆర్టీఏ కార్యాలయానికి చేరుతాయి. అక్కడి అధికారులు ఆన్‌లైన్‌లో కొనుగోలుదారుడి, విక్రయదారుడి వివరాలను సరిపోల్చుకుని వారం, పదిరోజుల్లో ఒరిజినల్ ఆర్సీ కార్డును ఇంటికి పోస్ట్ ద్వారా పంపిస్తారు. ప్రస్తుతం ఫైనాన్స్ లేని వాహనాలకే పరిమితం చేస్తున్నారు. ఫైనాన్స్ వాహనాలకు నో అబ్జెక్షన్ పత్రాలను అడిగే ప్రక్రియను పొందుపరిచిన అనంతరం వాటికి కూడా ఈ సేవను అందించనున్నారు.

# స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి

**- మంత్రి ఎర్రబెల్లితో చర్చించిన కవిత**

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా మంత్రి సీఎం కేసీఆర్ స్థానిక సంస్థలను, గ్రామ పంచాయితీలను బలోపేతం చేయడమే లక్ష్యంగా సంసిద్ధంగా ఉన్నారని, తదనుగుణంగా నిధుల కేటాయింపు మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. నిజామాబాద్‌లోని స్థానిక సంస్థలకు అధిక నిధులు కేటాయించాలని మంత్రితో చర్చించారు.

# మారని జిల్లా ఆసుపత్రి తీరు

**- సెక్యూరిటీ సిబ్బందే ఈసీజీ నిర్వాహకులు**

**- నిర్లక్ష్య దోరణిపై చర్యలు తీసుకోవాలని వినతి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న వైద్య సేవలు జనగామ జిల్లా ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో అందకపోవడం దారుణమని సీపీఎం నాయకులు జోగుప్రకాష్ విమర్శించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు రాజకీయాలు చేస్తూ ఆసుపత్రిని సరిగ్గా పట్టించుకోకపోవడంతో రాత్రి విధులు నిర్వహించాల్సిన డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో వైద్యాన్ని సెక్యూరిటీ సిబ్బంది, వార్డు బాయ్స్(ఆయాలు) అందిస్తున్న సంఘటనలు వెలుగులోకి వచ్చాయన్నారు. అత్యవసర విభాగంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నర్సు పర్యవేక్షించి రోగికి అత్యవసర పరిస్థితి ఉందని ప్రైవేట్ ఆసుపత్రికి పంపించిన సంఘటన మరువక





ముందే గురువారం రాత్రి వైద్యులు, వైద్య సిబ్బంది లేకపోవడంతో జిల్లా ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డే ఈసీజీ తీయడం, మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో వార్డు ఆయాలు బాలింతలకు గ్లూకోజ్‌లు పెట్టడం, తీయడం వంటివి జరిగిందని వాపోయారు. ఇట్టి సంఘటనపై కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టి జిల్లా వాసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జోగు ప్రకాష్ కోరారు. ఇంతకు ముందు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు సైతం వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించినా జిల్లా ఆసుపత్రిలో అటువంటి వైద్యసేవలు అందడం లేదని ఇంచార్జి సూపరింటెండెంట్‌ను తొలగించి అనుభవం, అవగాహన ఉన్న సూపరింటెండెంట్‌ను వెంటనే నియమించాలని కలెక్టర్‌ను కోరారు.

# చొప్పదండి సహకార సంఘానికి బెస్ట్ ఫెర్ఫామెన్స్ అవార్డు

**- వెల్మమల్లారెడ్డిని అభినందించిన కేంద్రమంత్రి అమిత్‌షా**



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి మరోసారి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఢిల్లీలో జాతీయ గ్రామీణ సహకార బ్యాంకుల, సహకార సంఘాల సమావేశాన్ని కొండూరు రవీందర్‌రావు అధ్యక్షతన నిర్వహించగా కేంద్రమంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. చొప్పదండి సహకార సంఘం రైతులకు అందించే రుణాల సదుపాయం రికవరి వందశాతం చెపట్టడం గత 20 సంవత్సరాలుగా రైతులకు విశిష్ట సేవలను అందిస్తున్నందుకు గాను చొప్పదండి సహకార సంఘాన్ని బెస్ట్ ఫర్‌ఫార్‌మెన్స్ అవార్డుకు ఎంపిక చేయగా ఈఅవార్డును ఢిల్లీలో చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డికి ముఖ్య కార్యనిర్వహణాధికారి అధికారి కల్లెం తిరుపతిరెడ్డిలకు కేంద్రమంత్రి అమిత్‌షా అందజేశారు. వెల్మ మాల్లారెడ్డిని కేంద్రమంత్రి అమిత్‌షా ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకురావడం హర్షనీయమని అన్నారు. ఈసందర్భంగా సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం సిబ్బంది రైతుల సహకారంతో విజయం సాధించమని అన్నారు. రైతులందరూ సకాలంలో రుణాలు చెల్లించడం వల్లె విజయానికి చేరువయ్యమని తెలిపారు. చొప్పదండి సహకార సంఘాన్ని జాతీయ స్థాయిలో నిలిపినందుకు వెల్మ మల్లారెడ్డి అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు

**- రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్**

**- సీఎంకు కటౌట్‌కు రాఖీ కట్టిన మహిళా కార్పోరేటర్లు**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రపంచంలో, దేశంలో ఎక్కడలేని విధంగా మహిళల సంక్షేమం కోసం సీఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గౌరవిస్తున్నారని రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ చౌక్‌లో మహిళా కార్పోరేటర్లు సిఎం కెసిఆర్ కటౌట్‌కు రాఖీలు కట్టిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మంత్రి తెలంగాణ ఆడబిడ్డలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు నాట్యం చేస్తారని పురాణాలు చెబుతున్నాయని, సీఎం కెసిఆర్ పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆసరా పింఛన్లు, వితంతు పింఛన్లు, కెసిఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. సీఎంను తోబుట్టువుగా బావించి తెలంగాణ మహిళలు రాఖీలు కడున్నారని అన్నారు. మంత్రి అంతకు ముందు వజ్రోత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణంలోని శ్రీహరినగర్‌లో ఇంటింటికి జాతీయ పతాకాలు పంపిణీ చేసి హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, కార్పొరేటర్లు , మహిళా సంఘాల సభ్యులు తదితరులున్నారు.



# నిర్ధేశిత సమయంలోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 12, ప్రభాతవార్త:** జిల్లాలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హల్‌లో సంబందిత శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎస్సీ వసతి గృహల నవీకరణ, గంభీరావుపేటలో భవిత సెంటర్, ఉప ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడి కేంద్రాల నిర్మాణం, ఎల్లారెడ్డిపేటలో వృద్దుల డే కేర్ కేంద్రం, డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో మౌళిక సదుపాయాలు తదితర అంశాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులు వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్‌మోహన్ రావు, డిడబ్ల్యూఓ లక్ష్మీరాజం, ఎల్లారెడ్డిపేట ఎంపిడిఓ చిరంజీవి, పంచాయితీ రాజ్ ఈఈ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత రక్షాబాంధన్

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ సమైక్యత రక్షాబాంధన్ ఘనంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారులు శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయనలను కలెక్టరేట్‌లోని వారి ఛాంబర్‌లో కలిసి రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ప్రతీ గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత రక్షాబాంధన్ పేరిట ప్రత్యేక రాఖీ వేడుకలు నిర్వహిస్తున్నామని, స్థానిక సిటీ కేబుల్ ఛానల్‌లో దేశ స్వాతంత్రం స్ఫూర్తిని వివరించే విధంగా లఘు చిత్రాలను ప్రదర్శిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్న పిల్లల దశ నుంచి దేశ భక్తి భావం, అనుబంధాల విలువలు తెలియజేయాలని, ఆ దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిడిపివో కవిత, చిన్నారులు, సిబ్బంది ఉన్నారు.

# భవన యజమానులపై నమోదైన కేసులు

## ఎఫ్ఐఆర్‌లో యజమానికి పేరులో గందరగోళం

## బల్దియా అధికారులు నోటీసులే ఇవ్వలేదన్న యజమాని ఆరోపణలు



**పోచమ్మమైదానం, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహా నగరంలోని జేపీఎన్ రోడ్ ప్రాంత పరిధిలోని మండి బజార్ వద్ద గత నెల 23న తెల్లవారు జామున భారీ వర్షాలకు పాత భవనం కుప్పకూలిపోయిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించగా మరొకరు గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన తర్వాత భవనాలు ఒకదినికొకటి పక్కనే ఉన్నాయని, జరిగిన సంఘటనకు భవనం పాక్షికంగా కూలిపోగా మిగిలిన భవనాన్నిమున్సిపల్ అధికారులు పూర్తిగా కూల్చివేశారని యజమానులు తెలిపారు. ఇంతకుముందే ఈ భవన యజమానులకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయడం అవాస్తవమని వారు పేర్కొన్నారు. బల్దియా అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మా మూడు ఇళ్ల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. గతంలోనే బల్దియా అధికారులు భవన యజమానులకు నోటీసులు జారీ చేసినట్లయితే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని భవన యజమానులు ప్రశ్నిస్తున్నారు. ఈ మూడు ఇళ్ల కూలిపోవడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారని ఒకరు గాయపడ్డారని మీడియాలో వచ్చిన కథనాలు దీనికి సంబంధించి, ఆయా ఇళ్ల యజమానుల నిర్లక్ష్యం వల్లే ఇళ్ల కూలిపోయాయనే కాకుండా ఇది ఒక హఠాత్పరిణామంగా మేము భావిస్తున్నాము అలాగే సంబంధిత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు పాత భవనాలను కూల్చివేయాలని ఆ ఇళ్ల యజమానులకు ఏ రోజు ఒక్క నోటీసు కూడా జారీ చేయలేదని వారు స్పష్టం చేశారు. ఇది పూర్తిగా ప్రకృతి వైపరిత్యాల వల్ల జరిగిన సంఘటనగా భావించాలని వారు గుర్తు చేశారు. సంఘటన ధర్యాప్తు విషయంలో సంబంధిత పోలీసు అధికారులుచెప్పిన విధంగా ఇళ్ల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి సంబంధించి ఇంతేజార్ గంజ్ పోలీస్ వరంగల్ వారు ఇంటి యజమానుల్లో ఒకరైన గుండ సంతోష్ పేరు నమోదు చేసినప్పటికీ వాస్తవానికి ఇంటి నెం. 9-5-32 (పాత ఇంటి నెం. 9/68)ని కలిగి ఉన్న ఈ హౌసింగ్ ప్రాపర్టీని రిజిస్టర్ద్ దస్తావేజుల ద్వారా వారసత్వంగా పొందిన వారు గుండా కిషోర్‌కుమార్ అనిప్రత్రికా ప్రముఖంగా తెలియజేస్తున్నామన్నారు. ఇట్టి ఆస్తిని శాంతియుతంగా స్వాధీనం చేసుకోవడం, అనుభవించడంలో సంపూర్ణ యజమానిని నేనేనని మా దివంగత తండ్రి స్వర్గీయ గుండా కైలాసం వ్రాసి ఇచ్చిన వీలునామా ప్రకారం పూర్తి హక్కుదారుడు గుండా కిషోర్ కుమార్‌గా పూర్తి బాధ్యత తనదేనని ఆయన తెలిపారు. అంతేకాకుండా మున్సిపల్ అధికారులు నోటీసుల జారీ చేయకుండా పాక్షికంగా కూలిపోయిన భవనాన్ని తరువాత పూర్తిగా కూల్చివేయడం జరిగిందని, భవన యజమానులకు ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండానే హుటాహుటిన మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్ ద్వారా భవనాన్ని పూర్తిగా కూల్చి వేసి అక్రమంగా తమ భవన నిర్మాణానికి సంబంధించిన వస్తువులను తీసుకెళ్లారని ఆ భవనయజమాని ఆరోపిస్తున్నారు. ఈ పాత ఇళ్లను కూల్చివేసిన సంబంధిత సిబ్బంది మున్సిపల్ అధికారుల ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నాట్లు సుమారు 20 లక్షల విలువైన సామాగ్రిని తరలించే హక్కు సదరు కాంట్రాక్టర్‌కు లేదని, అంతేకాకుండా సరైన విచారణలు చేయకుండా వారి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం పట్ల యజమాని తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని ఆయన తెలిపారు.

## తల్లి బిడ్డలను గెంటివేసిన అత్తింటివారు

**నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

తల్లి బిడ్డలను ఇంట్లోకి రానివ్వకుండా ఇంటికి తాలం పెట్టుకొని తల్లి బిడ్డలను గెంటివేసిన సంఘటన మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ముత్తోజిపేట గ్రామానికి చెందిన కొండ్లె రవళి, ఇదే గ్రామానికి చెందిన దిడ్డి రాజశేఖర్‌ను మూడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకుంది. వీరికి రెండు సంవత్సరాల కొడుకు ఉన్నారు. సంవత్సర కాలంనుంచి భార్యభర్తల మధ్య నిత్యం గొడవలు వస్తుండేవి. కాగా రవళి ఆరు నెలల నుంచి తల్లిగారి ఇంటి వద్దనే ఉంటుంది. శుక్రవారం తన కొడుకును తీసుకొ అత్తవారింటికి రావడంతో భర్త రాజశేఖర్‌తో పాటు కుటుంబ సభ్యులు ఇంటికి తాలం వేసుకొని వెళ్లిపోవడంతో రవళి ఇంటి ముందు నిరీక్షణ చేస్తుంది.



# వీఆర్ఏల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

**నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

వీఆర్ఏల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని వీఆర్ఏల జేఏసీ కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్ అన్నారు. శుక్రవారం నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె నిర్వయించి నెక్కొండ మండల వీఆర్ఏలు 19వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు శాంతియుత నిరసన సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల జేఏసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైరన్ ఇల్లులూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహారా, సారంగపాణి, కుమార్, వివేక్, తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

వీఆర్ఏలకు ఉద్యోగ భద్రతల కల్పించాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి 2017లో ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. చాలి చాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. 19 రోజుల నుండి సమ్మె చేస్తున్న పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్దపల్లి రవీందర్, గ్రె.నాగరాజు, తెప్ప పైడి, ప్రవంతి, శ్రీలత, కుమారస్వామి, మురళి, పాషా, సదానందం, ఐలయ్య, రమేష్, ఐలు స్వామి తదితరులు పాల్గొన్నారు.





## అజాదికా గౌరవ్ యాత్రను జయప్రదం చేయండి

**గార్ల, ఆగష్టు12 ప్రభాతవార్త:**

కాంగ్రేస్ పార్టి ఆధ్వర్యంలో నిర్వహించే అజాదికా గౌరవ్‌యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రేస్‌పార్టి మండల అద్యక్షులు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75నవత్సరాలు సందర్భంగా ఏఐసిసి పిసిసి పిలుపు మేరకు స్వాతంత్ర్య సమరంలో త్యాగాలు చేసిన సమరయోదులు అందించిన స్ఫూర్తితో కాంగ్రేస్ పార్టి ఆధ్వర్యంలో ఈనెల9 నుండి 15వ తేది వరకు జరిగే పాదయాత్రలో భాగంగా 14న ఉదయం10గంటలకు పాఖాలయేటి చెక్‌డ్యాం సమీపం నుండి మండల కేంద్ర పురవీధుల గుండా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈపాదయాత్రలో జిల్లా కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, జిల్లా, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు, పిసిసి సభ్యులు, బ్లాక్‌కాంగ్రేస్ అద్యక్షులు పాల్గొనున్నారని, ఎంపిటిసి, సర్పంచ్‌లు, యూత్‌కాంగ్రేస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, పార్టి అభిమానులు, శ్రేయోభిలాషులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## పాముకాటుతో వ్యక్తి మృతి

**మరిపెడ, ఆగస్టు 12, ప్రభాతవార్త:**



పాముకాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం మరిపెడ గ్రామానికి చెందిన ముదిరెడ్డి ఉపేందర్‌రెడ్డి (40) తన వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేస్తుండగా పొలం గట్టుపై పాము కాటు వేయగా స్థానికులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి చికిత్స చేశారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతిచెందారు. మృతునికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పీడిఎస్ బియ్యం పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

### ములుగు పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

**ములుగు, ఆగస్టు 12, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని అబ్బాపూర్, మహ్మద్ గౌస్ పల్లె గ్రామాలలో విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించి 65 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టుకున్నారు. పట్టుకున్న పీడీఎస్ బియ్యంతో పాటు రెండు వాహనాలను సివిల్ సప్లై అధికారులకు అప్పగించి క్రిమినల్ కేసు నమోదు చేసి ములుగు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ట్రాక్టర్ క్రింద పడి డ్రైవర్ మృతి





**నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ క్రింద పడి డ్రైవర్ మృతిచెందిన సంఘటన శుక్రవారం పట్టణ శివారు సర్వాపురం గ్రామ పొలాల్లో జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన గంగారపు శేఖర్ తన అత్తగారి గ్రామమైన సర్వాపురంలో ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నారు.

మహబూబాబాద్ రోడ్డులో నాగమయ్య గుడివద్ద ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ క్రింద పడి మృతిచెందారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**వైరా, ఆగస్ట్12, ప్రభాతవార్త:**

అన్న చెల్లెళ్ళ, అక్క తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీకైన రాఖీ రాక్షబంధన్ రాఖీ పౌర్ణమిని పురస్కరించిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నలకు, తమ్ముళ్ళకు అక్కలు, చెల్లెలు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వైరాలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి తమ అభిమానంతో తమ్ముళ్ళకు రాఖీ కట్టి ప్రేమను చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. అన్నకు గాని, తమ్ముడు గాని ప్రేమ సూచికంగా సోదరి కట్టే రాఖీ అనురాగాలకు ప్రతీక అని మహిళలు రాఖీ పండుగను ఘనంగా వాడవాడలా జరుపుకున్నారు.




## కేసిఆర్, కేటిఆర్ చిత్రపటాలకు రాఖీలు కట్టిన టిఆర్ఎస్ మహిళలు



పరకాల, ఆగస్టు 12, ప్రభాతవార్త



సోదర భావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు పరకాలలో ఘనగా నిర్వహించారు. శుక్రవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే ధర్మారెడ్డి, కటౌట్‌లకు టిఆర్ఎస్ మహిళలు రాఖీలు కట్టి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డిలకు కళావతి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్లు మాట్లాడుతూ రాఖీ పండుగ ఎంతో విశిష్టమైనందని అక్క చెల్లెల్లు తమ్ముడికి గాని అన్నకు గాని రాఖీ కట్టిన తదుపరి వారికి అండగా భరోసాగా ఉంటానని ధైర్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణలోని ఆడపడుచుల అందరికి కేసిఆర్, కేటిఆర్‌లు ఒక అన్నలా, ఇంటి పెద్దలా భరోసా కల్పిస్తున్నారన్నారన్నారు.

రాష్ట్రంలో మహిళల రక్షణకు సీఎం కేసిఆర్ షీటీమ్స్‌ను ప్రవేశపెట్టారన్నారు. పారిశ్రామిక రంగంలోనూ రాణించేవిధంగా ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తున్నదని చెప్పారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలనే ఉద్దేశంతో స్తానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు దగ్గు విజేందర్‌రావు, నిప్పని సత్యనారాయణ, కౌన్సిలర్లు నల్లెల్ల జ్యోతి, అనిల్‌కుమార్, బండి రాణిసదానందంగౌడ్, మార్క ఉమాదేవి, రగుపతిగౌడ్, పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను, పట్టణ యత్ అధ్యక్షులు మొలుగూరి శ్రీనివాస్, పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని వార్డు అధ్యక్షులు బండి వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి రాఖీలు

కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

రక్షాబంధన్ సందర్భంగా తెరాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు, ఐటి శాఖా మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ఆదేశానుసారం మండల పార్టీ కారేపల్లి కార్యాలయంలో శుక్రవారం మహిళా ప్రజాప్రతినిదులు సర్పంచ్‌లు నాయకులు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 ఏళ్ల తెరాస పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశానికే మార్గదర్శకులైన సిఎం కెసిఆర్ పాలనపట్ల హర్షం వ్యక్తం చేసారు మరిన్ని కార్యక్రమాలను అమలుచేస్తూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశలో మార్పులు తీసుకవస్తున్న కెసిఆర్‌కు ప్రజలు మరో అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, తోటకూరి శోభారాణి, ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సీనియర్ నాయకులు అడ్డగోడ అయిలయ్య, బిసి అనుబంధ సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, జామ్లా నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్

రాఖీ కొనుగోళ్లతో సందడి

స్వీట్లకు భారీ గిరాకీ

అన్న తమ్ముళ్లకు రాఖీకట్టిన అక్క చెల్లెల్లు





ప్రభాతవార్త-పరకాల:

అమ్మలోని మొదటి అక్షరం... నాన్నలోని చివరి అక్షరం రెండింటి కలయిక అన్న అనే పదం, చెలిమిలోని మొదటి అక్షరం, తల్లిలో చివరి అక్షరం రెండింటి కలయికే చెల్లి అనే పద అన్నా చెల్లెలి ప్రేమే అపురూపం, అక్కఆ తమ్ముడి బంధమే అమూల్యం... భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి రూపం అన్నా చెల్లెళ్లు, అక్కా, తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం పరకాల పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. అడపడుచులు ఉదయాన్నే లేచి స్నేనాలు ఆచరిం నూతన బట్టలు ధరించి స్వీట్లు, పిండిపంటలు తయారు చేసి రాఖీలు కొని తెచ్చుకొని తమ, తమ సోదరులకు కట్టి కలకాలం ఇలాగే ప్రేమానురాగాలతో ఒకరినొకరు రక్షగా ఉండాలని కోరుకున్నారు. ఆత్మీయ బంధం కడవరకు ఇలాగే ఉండాలని ఆడపడుచులు ఆకాంక్షించారు. పట్టణంలో ఎక్కడ చూసిన పండుగ వాతావరణం సంతరించుకుంది. శ్రీసరస్వతి శిశు మందిరంలో పట్టణలోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా వృద్దులు, పిల్లలు రోజంతా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు.

### గ్రామాల్లో అబ్బుర పరిచిన, రాఖీ పౌర్ణమి వేడుకలు

ఏడాదికోసారి వచ్చే రక్షాబంధన్ వేడుకలు పరకాల మండలంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు, తమ అన్న దమ్ములకు రాఖీ కట్టి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. సోదరులకు మిఠాయిలు తినిపించారు. ఆడబిడ్డల రాకతో ఇళ్ళన్నీ సందిగా మారాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తోబుట్టువుల మధ్య అనుబంధం, అప్యాయతలను పెంచేందుకు రాఖీ పండుగ దోహద పడుతుందని అన్నారు. మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాలల్లో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అక్కా,చెల్లెళ్లు తమ అన్నాదమ్ములకు రాఖిలను కట్టి బందాలను మరింత బలోపేతం చేసుకున్నారు. ఆనవాయితీగా వస్తున్న రాఖీ వేడుకలు శుక్రవారం అబ్బూర పరిచే విదంగా కొనసాగాయి.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

పర్వతగిరి, ఆగస్టు 12,ప్రభాతవార్త

రాఖీ పర్వదినాన్ని పురస్కరంచుకొని పర్వతగిరి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ, సెంటర్‌లో కస్తూర్బా హాస్టల్‌లో తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోకు సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్, ఎంపిపి లునవత్ కమల పంతులు, కోఆప్షన్ నెంబర్ సర్వర్, ఎంపిటిసి మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, తెరాస మండల అధ్యక్షులు రంగుకుమార్, జీపీ కార్యదర్శి తెరాస గ్రామ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగెల విజయ, అధ్యక్షుడు మాడుగుల వెంకన్న, మాజీ ఎంపిటిసి రమేష్, వార్డు మెంబర్ వీరన్న, రమేష్, అర్షం కుమార్, బొట్ల



యాకుబ్ పాల్గొన్నారు.

## మీడియా సంస్థల ద్వారా వజ్రోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరికి చేరవేయాలి



రాయపర్తి, ఆగస్టు 12, ప్రాతవార్త

మీడియా సంస్థల ద్వారా 75వ భారత స్వాతంత్ర్య వజ్రత్సవ వేడుకలు ప్రతి ఒక్కరికి చేరవేయాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాఖీ దినోత్సవం సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా వజ్రోత్సవ కార్యక్రమాలు ప్రసారాలకు విజ్ఞప్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికలు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ముఖ్య భూమిక పోషించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ కార్యక్రమాల ప్రసారాలను ప్రతి ఒక్కరికి చేరవేయాలని ఆయన కోరారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఆనాటి నుండి నేటి తెలంగాణ సాధన ఉద్యమంలో పాత్రికేయుల పాత్ర కీలకమైనదని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామినాయుడు, జడ్పిటిసిలు రంగుకుమార్‌గౌడ్, మార్గం బిక్షపతి, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జి.కిషన్, ఫ్యాక్స్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, ఎంఇవో నోముల రంగయ్య, స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, ఎంపివో తుల రామ్మోహన్,వీవో గుమ్మడి వీరభద్రం పాల్గొన్నారు.

## అన్న చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రాఖీ



రాయపర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త

అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకొని మండలంలోని తీర్మాలయపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి రక్షాబందన్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వారికి విద్యార్థులు, ఉపాధ్యాయినీలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరుడు, సోదరీ మధ్య ఆప్యాయతకు నిదర్శనం రాఖీ పండుగ అని అన్నారు. ఆడపిల్ల ఉన్న ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ లక్ష్మినారాయణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి నయీమ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామచందర్, టిఆర్ఎస్ నాయకులు సతీష్, చందు, రాముయాదవ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు ఆజాదికా గౌరవ్ యాత్ర

ప్రభాతవార్త , జనగామ :

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు నేడు జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ ప్రధాన కూడలి నుండి ఆర్‌అండ్‌బీ అతిథి గృహం మీదుగా శామీర్‌పేట, పసరమడ్ల, ఓబుల్‌కేశవాపురం, చిన్నరాంచెర్ల నుండి బచ్చన్నపేట వరకు ఆజాదీకా గౌరవ యాత్ర కొనసాగుతుందని జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి తెలిపారు. కావున జనగామ నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల నాయకులు, ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అటల్ ఫౌండేషన్ యువజన అధ్యక్షులుగా రాకేష్ రెడ్డి

*వరంగల్, ఆగష్టు 12, ప్రభాతవార్త*

భారత రత్న అటల్ వాజ్‌పాయ్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న అటల్ ఫౌండేషన్ తెలంగాణ యువజన విభాగం అధ్యక్షులుగా ఏనుగుల రాకేష్ రెడ్డి నియమిస్తు వ్యవస్థాపక అధ్యక్షుడు మలా వాజ్‌పాయ్ తివారీ చేతుల మదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. బిట్స్ పిలానీలో ఉన్నత విద్యనభ్యసించి మూనివర్సీటీ గోల్డ్ మెడల్ సాధించిన ఆయన చదువుతున్న రోజుల్లో విద్యార్థి సంఘ ఎన్నికల్లో నేటికి ఎవరూ అందుకోలేని మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారు. ఆర్థికాంశాలపై పలు పుస్తకాలు రాయడంతో పాటు వార్తపత్రికల్లో వ్యాసాలు వివరణాత్మకమైన విశ్లేషణలు కూడా చేస్తుంటారు. కార్పోరేట్ సంస్థలో పనిచేసిన అనుభవం బెంగుళూర్ సిటీ బ్యాంక్‌లో ఆ తర్వాత అమెరికాలో ఉన్నత ఉద్యోగం చేసిన అనుబవం ఉంది. ప్రజాసేవపై మక్కువ, సమాజంపట్ల బాధ్యతతో కూడిన నాయకత్వంపై మక్కువతో ఉద్యోగం వదిలేసి క్రియాశీలక రాజకీయాల్లోకి రావడం జరిగింది. ప్రస్తుతం బీజేపిలో రాష్ట్ర అధికార ప్రతినిధి బాధ్యతలు నిర్వహిస్తున్న రాకేష్ రెడ్డికి సేవా దృక్పథం, ఆధ్యాత్మిక చింతన, ఉన్నత విద్యను గుర్తించిన అటల్ ఫౌండేషన్ వారు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా నియమించడం కలిసొచ్చే అంశంగా మారనుంది.

## ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన ఎంపిపి జెడ్‌పిటిసీ

*నడికూడ,ప్రభాతవార్త:*

రాఖీ పౌర్ణమి సందర్భంగా నడికూడ మండల మహిళా ప్రజాప్రతినిదులైన ఎంపిపి మచ్చ అనసూర్య జెడ్‌పిటిసి కోడెపాక సుమలత లు పరకాల నియోజక వర్గం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే దంపతులు వీరిని ఆశీర్వదించారు.వీరితో పాటు మచ్చ రవిందర్,కోడెపాక కర్ణాకర్ పాల్గొని వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరకాల నియోజక వర్గ మహిళా సోదరిమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## 33వ డివిజన్‌లో ఘర్‌కా తిరంగా



*వరంగల్, ఆగష్టు 12, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 75 వసంతాల వజ్రోత్సవాల్లో భాగంగా నగరంలోని 33వ డివిజన్‌లో బీజేపి నాయకులు జిల్లా ట్రేడర్ కో కన్వీనర్ చిలువేరు రాజేందర్ అధ్యక్షతన జాతీయ జెండా పంపిణీ కార్యక్రమం నిర్వాహించారు. డివిజన్ వాసులకు జెండాలు పంపిణీ చేసి ప్రతి ఇంటిపై జాతీయ జెండ ఎగురవేసి తమ దేశ భక్తితో పాటు ఐక్యతను చటాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క భారతీయుడు జెండా ఎగురవేసి గర్వించాలని తమ ఇంటిలాగే దేశాన్ని కూడా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, గోరంట్ల హరి, సామల అవినాష్,రవళి, వనం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై సమావేశం

*మామునూర్, ఆగష్టు 12, ప్రభాతవార్త*

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ కమిటీకి సంబంధించిన కార్మికుల సమస్యలపై మండల అధ్యక్షుడు సదన్ రావ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి పాల్గొని కార్మిక సమస్యలపై చర్చించారు ప్రతి కార్మికునికి జిల్లా కమిటీ నుంచి అన్ని విధాల సహాయ సహకారలు ఉంటాయని తె లిపారు. అలాగే మండల గ్రామ కమిటీ నాయకులు కార్మికులకు అందుబాటులో ఉంటూ ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కనకం ప్రవీణ్, బొనగిరి సంతప్, ఎడ్ల బుగులయ్య, కోశాధికారి వమ్మద్ అజీమ్, కార్యవర్గ సభ్యులు మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంబోతుకు గ్రామస్తుల పూజలు

*కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామస్తులు ఆంబోతుకు శుక్రవారం పూజలు నిర్వహించారు.మూడు విజయ బాలు ఆధ్వర్యంలో గ్రామానికి ఆంబోతును విరాళంగా ఇవ్వడంతో సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు.గ్రామంలో కోలాహలంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భట్టు నాను,గోపి,లక్ష్మణ్,బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు బాగుంటేనే మానవులకు మనుగడ



*ఎల్కతుర్తి, ఆగష్టు 12, ప్రభాతవార్త*

ఎల్కతుర్తి క్రాస్ దామెరకు వెళ్ళే రూట్లో ఎన్నో ఏళ్ల నుంచి గుంతలు ఏర్పడి ఉండడం వల్ల రక పోకలకు అంతరాయంతో పాటు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులున్న క్రమంలో రాఖీ పండగ రోజున స్థానిక సీఐ శ్రీనివాస్ ఎస్సై జక్కుల పరమేశ్వర్ టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో దొడ్డు కంకర వేసివాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణంలో సాఫీగా జరిగే విధంగా చూసిన స్థానిక పోలీసులకు సిబ్బందికి టీఆర్ఎస్ ఆయకులకు రుణపడి ఉంటామని ప్రయాణికులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్యగౌడ్‌తోపాటు సీఐ శ్రీనివాస్ ఎస్సై పరమేష్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజుయాదవ్, రైల్వే బోర్డు యేల్తురి స్వామి పిట్టల మహేందర్ గుండా ప్రతాప్ రెడ్డి అల్లకొండ రాజు, జూపాక జడ్సన్ అంబాల రాజు రోడ్డు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి ఉత్సవాలు



*ఎల్కతుర్తి, ఆగష్టు 12, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలో రాఖీ పౌర్ణమి రోజుల మహిళలు పిల్లలు వృద్దులు అన్నదమ్ములకు అతీతంగా జరిగే రాఖీ పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దామెర చింతలపల్లి గోపాల్‌పూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మహిళ సోదరీహనులు సోదరులకు రాఖీలు కట్టించి అతి ఉత్సవంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో బస్టాండ్‌లో ఆటో స్టాండ్‌లోని మహిళా మణులు ఎక్కడ చూసినా మహిళా సోదరులు అతి ఉత్సాహంగా పాల్గొని అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



*మామునూర్, ఆగష్టు 12, ప్రభాతవార్త*

భవన నిర్మాణ రంగంలో పని కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని టీబీఎన్ఆర్‌కేఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండీ సాదిక్ ప్రభుత్వాన్ని కోరారు. నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ఈఎస్ఐ హస్పటల్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని55 సంవత్సరాలున్న కార్మికులకు 5వేల పించన్ సౌకర్యం, జీవిత కాలం లేబర్ కార్డు కొనసాగించాలి. నకిలీ లేబర్ కార్డులు గుర్తించి తొలగించాలని, ఇండ్లు లేని కార్మికులను గుర్తించి సొంత ఇంటి కలను సాకారం, సాధారణంగా మరణించిన కార్మికునికి 5లక్షల ఇన్సూరెన్స్ ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని 5లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సాధిక్ కోరారు. అలాగే లక్ష మోటారు సైకిల్‌లను అసలైన కార్మికులను గుర్తించి ఇవ్వాలని తెలియజేస్తూ, కార్మికులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకున్నపుడే కార్మిక కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని సాధిక్ ప్రభుత్వాన్ని కోరారు.




## కలెక్టరేట్‌లో రాఖీ సంబరాలు



*ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:*

స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అనాధ చిన్నారులు, మహిళలు, ఉద్యోగులు అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు రాఖీలు కట్టారు. జిల్లా కలెక్టరేట్‌లో చిన్నారులు, ఉద్యోగులు, మహిళలు పాల్గొనడంతో రాఖీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**..... పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ సందడి**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాఖీ పండుగ వేడుకలు



ఘనంగా జరిగాయి.ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సమక్షంలో మల్లికాంబ మనోవికాస ఆశ్రమానికి చెందిన చెవిటి, మూగ అమ్మాయిలు మహిళా బంధు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కట్టారు. అనంతరం వినయ్ భాస్కర్‌కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు అక్కాచెల్లెల్లు వినయ్ భాస్కర్‌కు రాఖీ కట్టారు. వారందరికి ఎమ్మెల్యే రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ప్రేమానురాగాలు, ముఖ్యమంత్రిపై, మంత్రి కేటీఆర్‌పై, తనపై ఎళ్లవేళలా ఉండాలన్నారు. ఆడపడుచులకు తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటారాన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజయ్య



*ధర్మసాగర్, ఆగష్టు 12, ప్రభాతవార్త*

మండలంలోని కరుణాపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ మండలయూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు సుమన్ కూతురు ట్వీన్సీ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరై ట్వీన్సీ చేత కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహా ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ పట్ల మహేష్ నాయకులు విఖరవి, దయాకర్, బొల్లేపాక సంపత్, నగేష్, నర్సయ్య, బాబు, చెవూరి సురేష్, గుజ్జపు ప్రవీణ్, నల్లజేమ్స్ పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

*ఖిలావరంగల్, ఆగష్టు 12, ప్రభాతవార్త*

37వ డివిజన్‌లోని మైనార్టీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాలలో రాఖీ వేడుకలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. విద్యార్థినిలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు .రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యేనే తమ అన్నగా వచ్చి వేడుకల్లో పాల్గొనటంతో అక్కడంతా సందడి నెలకొంది.




## ఘనంగా హర్‌ఘర్ తిరంగ అభియాన్





**నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

పట్టణంలో బిజెపి జాతీయ కమిటీ పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మండల అధ్యక్షులు కొత్త శ్రీనుల ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు బిజెపి జాతీయ నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, మల్యాల సాంబమర్తి, దుగ్యాల సమ్మయ్య, పంజాల రాము, మల్యాల వంశీ, గూడూరు సందీప్, దగ్యాల సమ్మయ్య, దండు క్రాంతి, వంగ అశోక్, సప్తగిరి, రాదారపు రాజు, శివాజి, నగేష్, గుంటి వీరప్రకాష్, పతి_ంజ్ఞసింగ్, ఉమా, చేపూరి నాగరాజు, విజయ్‌సింగ్, వివిధ బూత్ అధ్యక్షులు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం 75వ స్వాతంత్ర్య జ్రోత్స వాల్లో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో జాతీయ జెండాలతో మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి గటికి అజయ్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు శుక్రవారం రోజున నెక్కొండ మండల కేంద్రంలో 100 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ చేటప్టారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు సింగారపు సురేష్, శీలం వెంకన్న, వడ్డె సురేష్, సీనియర్ నాయకులు, తాలూరి లక్ష్మయ్య, శ్రీరంగం శ్రీనివాస్, తోట సాంబయ్య, కాసు మల్లికార్జున్‌రెడ్డి, మూసిన మాధవ్, సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, కక్కెర్ల అనిల్, గోపగాని శ్రీకాంత్, లైవెట్టి వినయ్, దేవనబోయిన విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మండల కేంద్రంలోని శుక్రవారం అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ పౌరులు సమైఖ్యతను చాటిచెప్పాలని, భారత దేశ ప్రజలు ఆత్మగౌరవంతో ఉండాలని ఎంతో మంది మహనీయులు వారి ఆత్మత్యాగాలను పనంగా పెట్టి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారని ఆయన గుర్తు చేశారు. అలాంటి మహనీయులను నిత్యం స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బొట్ల పవన్, వల్లె రమేష్, ఉపాధ్యక్షులు మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి కక్కెర్ల చిన్న సమ్మయ్య, నాయకులు రాజేష్, యశ్వంత్, గణేష్, నాగరాజు, బిక్షపతి, నరేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో ఘనంగా రాఖీ ఉత్సవాలు

**నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

అన్నచెల్లెల్ల అనురాగ బందానికి అక్కా తమ్ముళ్ల అప్యాయత బందానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్ పండుగను శుక్రవారం డివిజన్‌లోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలతో పాటు నర్సంపేట పట్టణంలో ప్రజలు, అధికారులు ప్రజాప్రతినిధులు పండుగలో భాగస్వాములు అయ్యారు. ప్రతి ఒక్కరు పండు శుభ వేళ అనురాగ అప్యాయతలు కలిగి ఉండాలని అదేవిధంగా కుటుంబసభ్యులతో సు:ఖ సంతోషాలతో జీవించాలని రాఖీలు కట్టారు. పలువురు కౌన్సిలర్లు, ఇతరప్రజాప్రతినిధులు రాఖీలు కట్టారు.చైర్మన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటిఆర్‌ల నెలువెత్తు ఫ్లెగ్జీలు ఏర్పాటు చేసి వారికి రాఖీలు కట్టారు. పార్టీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణకు తన సోదరి రాఖీ కట్టి జీవించారు.అదేవిధంగా ఆయా గ్రామాలలో మహిళలు తమ అన్నలకు తమ్ముళ్లకు రాఖీలు కట్టి జీవించారు.

**దుగ్గొండిలో....**

మండల కేంద్రంలో రాఖీ పండుగనుశుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అన్నయ్యలకు చెల్లెమ్మలు రాఖీ కట్టి సోదరభావాన్ని చాటుకున్నార కాగా మహాత్మజ్యోతిరావుపూటే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు రాఖీలు కట్టారు. మండలంలోని 34 గ్రామాల్లో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**నల్లబెల్లిలో....**

మండలంలోని అన్ని గ్రామాల్లో సోదరీ సోదర రక్తసంబందానికి ప్రతీక రక్షాబంధన్ కార్యక్రమం అని మండల ప్రజలకు రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా గురువారం జాతీయ సమైఖ్యత రక్షాబంధన్ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోనె శ్రీదేవి అధ్యక్షతన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్‌తో పాటు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వైస్‌ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, సర్పంచ్ గోనె శ్రీదేవిలు రాఖీ కట్టి సోదర సోదరీ భావాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, కుమార్, అరవింద్, హరీష్, సాయి, అఖిల్, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.







# సమ్మెలోనే వీఆర్‌ఏలు



## పేరుకుపోతున్న రెవిన్యూ సమస్యలు ఇబ్బందులు పడుతున్న ప్రజలు స్పందించని ప్రభుత్వం

**ప్రభాతవార్త- చెన్నారావుపేట:**

గ్రామ రెవిన్యూ సహాయకులు చేపట్టిన సమ్మె రోజుల తరబడిగా కొనసాగుతూనే ఉంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ శాంతియుతంగా సమ్మె చేపడుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం వీఆర్‌ఏలు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి పేస్కేలు వర్తింప చేయాలంటూ వీఆర్‌ఏలు చేపట్టిన సమ్మె నేటికి 20వ రోజుకు చేరుకుంది. గతంలో ఎన్నో సార్లు సమ్మె చేపట్టినప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వీఆర్‌ఏలు అంతా ఏకతాటిపైకి వచ్చి డిమాండ్లు ఎన్ని అవాంతరాలు ఎదురైనా సమ్మె కొనసాగింపు వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవదిక సమ్మె యదావిధిగా కొనసాగుతుంది. శాంతియుతంగా రోజుకో నిరసన కార్యక్రమం చేపడుతూ తమ యొక్క సమస్యలకు సానుకూలంగా స్పందిచాలని వారు వేడుకుంటున్నారు.

**పేరుకుపోతున్న రెవిన్యూసమస్యలు....**

కాగా రెవిన్యూ శాఖలో వీఆర్‌ఏలు క్షేత్రస్థాయిలో ఎంతో కీలకం అని చెప్పవచ్చు. కుల దృవీకరణ పత్రాలు మొదలుకొని భూతగాదాలు అత్యవసర సేవల్లో తమవంతు పాత్ర పోషిస్తుంటారు. అలాంటి వీఆర్‌ఏలు నేటికి పేస్కేలు అమలు కాకుండా పోయింది.

**రెండేళ్లు వెట్టిచాకిరి....**

కాగా అవినీతిఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం వీఆర్‌వోలకు ఎలాంటి విధులు అప్పగించక కార్యాలయానికే రాకుండా ఇంటికే పరిమితం చేసింది. దీంతో పనిభారం వీఆర్‌ఏలపైనే పడిందని చెప్పవచ్చు. తహసీల్దార్ వంటి ఏ అధికారి ఆయినా వీఆర్‌ఏల పైన ఆధార పడసాగారు.దీంతో వీరి పనులే కాకుండా వీఆర్‌ఏల పనులన్ని చేయాల్సి ఉంది. అయినప్పటికి ఏమాత్రం వెనుకడుగు వేయకుండా నాటి నుండి నేటి వరకు విధులు నిర్వర్తిస్తూనే ఉన్నారు. పనిభారం పెరిగినా వేతనాలు పెరగకపోవడంతో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

**పేరుకుపోయిన రెవిన్యూసమస్యలు.....**

కాగా 20 రోజుల నుండి వీఆర్‌ఏలంతా నిరవదిక సమ్మెలో ఉండటంతో క్షేత్రస్థాయిలో రెవిన్యూ సమస్యలు పేరుకుపోతున్నాయని ఆ శాఖా అధికారులు పేర్కొంటున్నారు. దృవీకరణ పత్రాలు, కళ్యాణలక్ష్మీ, రెండు పడకగదుల ఇళ్ల ఎంపిక, వర్షాలకు దెబ్బతిన్న పంటలు, కూలిన ఇండ్లు ముంపు ప్రాంతాల పరిశీలన దరణిలోని భూ వివిదాలు క్షేత్రస్థాయిలో రెవిన్యూ సమస్యలన్ని పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు.వాటిని పరిష్కరించేందుకు ఎవరిని అడుగాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో అటు వీఆర్వోలు, వీఆర్‌ఏలు లేక సమస్యలు పరిష్కరించేందుకు పైస్థాయి అధికారులు మల్ల గుల్లాలు పడుతున్నారు.ఇప్పటికే మండలంలో పనిచేసే గిర్దావర్లు జిల్లా కలెక్టర్‌కు సమస్యలు వివరించినట్లు తెలుస్తోంది. కాగ వీఆర్‌ఏలు నిరవదిక సమ్మె చేస్తున్న ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకుండా పోతుందని పలువురు పేర్కొంటున్నారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామిని అమలు చేయమంటున్నావ తప్పా ఏ డిమాండ్లు లేవంటున్నారు. తమ పనిని గుర్తించి డిమాండ్లు నెరవేర్చేందుకు సానుకులంగా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తాము భావిస్తున్నామన్నారు. ఏదేమైనా రెవిన్యూ శాఖలో కీలక విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించి సమ్మెకు ముగింపు పలికాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పవచ్చు.

## ముత్తోజిపేటలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి



**నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

పట్ట పరిధిలోని ముత్తోజిపేటలో శుక్రవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందించడం జరిగింది.ఇందులో పాల్గొన్న వారు జడ్పిటిసి ఎంపిపి మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి మండల నాయకులు, గ్రామసర ంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, మండల నాయకులు తాళ్లపెల్లి రాంప్రసాద్, మండల కోఆప్షన్ ఎండి. చాంద్‌పాషా, గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ రాయచిట్టి బుచ్చయ్య, వార్డు మెంబర్ గుర్రం శ్రీనివాస్, సీహెచ్ రమేష్, టి.రవీందర్,ఆవుల వెంకన్న, ఎండి.యాకుబ్‌పాషా, జే.అశోక్, జీ. విజేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ఎం.రమేష్, ఎండి. అబ్దుల్లా, శివ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్‌రన్‌ను విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు మండల కేంద్రంలో నిర్వహించే ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, మండల ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమానికి వచ్చే వారు తమ తమ త్రివర్ణ పథకాలతో చేతబూని ఉదయం 9గంటల లోపు స్థానిక ఎంపిడివో కార్యాలయం వద్ద పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు రావాలని ఆయన కోరారు. అనంతరం కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ఈ ఫ్రీడమ్ రన్, ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## 17వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**మల్లంపల్లిని మండలంగా ప్రకటించాలి**

**సాధన సమితి నాయకులు చంద రాము**

*ములుగు, ఆగస్టు 12, ప్రభాతవార్త :*

మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని సాధన సమితి నాయకులు చంద రాము అన్నారు. సాధన సమితి నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో సాధన సమితి నాయకులు పాల్గొని రాఖీ పండుగ ఉత్సవాలను ఉద్యమ స్ఫూర్తితో జరుపుకున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఇచ్చిన మాట ప్రకారం 20వ తేదీ లోపు మండలం ఏర్పాటు పైన స్పష్టత తీసుకురాలేక పోతే వాయిదాలు పెడుతున్న ప్రజా ప్రతినిధల భరతం పడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి అధ్యక్షులు గోలొ్కండ రాజు, నాయకులు కానుగంటి సతీష్, సిహెచ్ శ్రీకాంత్ రెడ్డి, సంపత్, ల్యాద శ్యాం రావు, చిట్టిరెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి, ల్యాద లక్ష్మణ్, గూడెపు రాజిరెడ్డి, మొర్రి రాజు, ముత్యాల వెంకటేశ్వర్లు, పల్లె ప్రతాప్ రెడ్డి, రాకేష్ శర్మ, గుండెబోయిన ఐలయ్య, ఇటికాల కర్ణాకర్, కొంగరి నరేందర్, ఇటుకాల రాజు, మర్జ రాజీరు, గాజు అజయ్ పాల్గొన్నారు.




## మండల సాధన సమితికి రాఖీలు కట్టి మద్దతు

**లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలి**

**డిసిసిబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు**

*వెంకటాపూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :*

లక్ష్మీదేవిపేట మండల సాధన సమితి సభ్యులకు స్థానిక మహిళలు రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం రాఖీలు కట్టి తమ మద్దతు తెలిపారు. మండల సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష 20 రోజులకు చేరింది. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు మాట్లాడుతూ అన్ని రకాలుగా అర్హతలు ఉన్న లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు తండ రమేష్, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, గట్టు శ్రీనివాస్, అంతగిరి రాజు, నూనేటి సమ్మయ్య, చిర్ర వీరయ్య, వీరగాని రమేష్, సత్యం, ముడిగె ఓదెలు, చేను నరేష్, చిన్నా, మొగిలి, గ్రామంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల సహాయం

**బియ్యం, నగదు అందజేత**

*మంగపేట ఆగస్టు12, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని రాజు పేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నగదు, బియ్యం అందించి అండగా నిలిచారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు రాజుపేట గ్రామానికి చెందిన నిరుపేద అయిన వెంకట్రామయ్య కుటుంబానికి సహాయంగా 25కేజీల బియ్యం, రూపాయలు 25వందలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సీతక్క వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ములుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్‌ఖాన్, జిల్లా కార్యదర్శి శేషు, బ్లాక్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి, పీఎసీఎస్ డైరెక్టర్ కోడం బాలక్రిష్ణ. మండల యూత్ అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్, మండల యూత్ అధ్యక్షులు సుధీర్, లక్ష్మణ్, సోషల్ మీడియా మండల ఇంచార్జి కర్రి నాగేందర్‌బాబు పాల్గొన్నారు.



## ఘనంగా ' రక్షా బంధన్ వేడుకలు '

**అన్నా,చెల్లెళ్ల ఆప్యాయతకు ప్రతీక రాఖీ**

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 11, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో రక్షా బంధన్ వేడుకలను శుక్రవారం ప్రజలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. సంస్కృతి, సాంప్రదాయాలకు వేడుకగా రాఖీ పండుగ వేల తోబుట్టువుల ప్రేమకు ప్రతీకగా అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల ఆప్యాయతకు ప్రేమానురాగానికి ప్రతీకగా రాఖీ పండుగను పలువురు అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు రక్షా బంధన్ పండుగను వైభవంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పలు రాఖీ దుకాణాలు, మిఠాయి దుకాణాల వద్ద జన సంద్రంతో సందడి వాతావరణం నెలకొంది.



## అనురాగబంధాలకు ప్రతీక ఘనంగా రక్షాబంధన్

*గార్ల, ఆగష్టు12 ప్రభాతవార్త:*

అన్నా, చెల్లెళ్ళ, అక్క తమ్ముళ్ల అనురాగ బంధాలు, రక్త సంబంధంతో పాటు ఆత్మీయ అనుబంధం గల అక్కా చెల్లెలు, తమ సహోదరులకు వారి హృదయాల్లో ఉన్న ప్రేమకు గుర్తుగా జీవితకాలం ధైర్యాన్ని, సంతోషాలను అందించి తోడుగా ఉండాలని రాఖీపట్టీలను కట్టి అనుబంధాలను రెట్టింపు చేసేలా శుక్రవారం మండలంలో రక్షాబంధన్‌ను అత్యంత సంబరాలతో ఘనంగా జరుపుకున్నారు. నడుస్తున్న ఫాస్ట్ జనరేషన్‌లో, తీరిక లేక దూరమవుతున్న తోబుట్టు సంబందాలు రాఖీపట్టీలతో తీరిక చేసుకోవడంతో దగ్గరవుతాన్నాయి, గ్రామాలలో ఈసందడి మరింతగా కనబడుతుంది. రెండు రోజులు ముందుగా పుట్టింటికి, సోదరుడి ఇంటికి వెళ్ళాలని అతృత, మహిళలు తెల్లవారు జామునే లేచి తలంటు స్నానాలు ఆచరించి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొండంత అండగా ఉండే అన్నలకు, తమ్ములకు రాఖీలను కట్టి సంతోషాలతో పాటు కష్టాలలో వెన్నంటి ఉండాలని రక్షగా రాఖీపట్టీని కట్టి హారతి అందించి, స్వీట్లు తినిపించడం సోదరుడు తన తోబుట్టువుకు కానుకలు అందించి ఎల్లవేళలో వెన్నంటి ఉంటానని ధైర్యాన్ని మనుసునిండ అందించడంతో అంతా ఇంట్లో సందడి సంబురాలు చేసారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటా ఆడపడుచులు పుట్టింట సందడితో గ్రామాలు కళకళలాడాయి. తోబుట్టువులతో పాటు ఆత్మీయులు కూడ సోదర భావంతో రాఖీలు కట్టి ఆత్మీయతను పంచుకొని కుటుంబ సంబందాలను పెంచుకున్నారు. జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీ, సొసైటీ ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, తెరాస మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, వివిధ పార్టిల నేతలు మండల ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో వ్యాపార దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి.






## వజ్రోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

**- ఎమ్మెల్యే రెడ్యానాయక్**

*మరిపెడ, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

దేశానికి స్వతంత్రం వచ్చి 75 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 22 వరకు వజ్రోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో వజ్రోత్సవ నిర్వహణపై డోర్నకల్ నియోజక వర్గ అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రకటించిన తేదీల వారిగా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. నేడు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు. దేశ ఉన్నతిని భవిష్యత్తు తరాలకు తెలిసేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్లను ఆదుకోవాలి

**రేషన్ డీలర్ల మండలాధ్యక్షులు గొర్రె వెంకన్న**

*కేసముద్రం, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల బంద్ సందర్భంగా మండల పరిధిలోని అన్ని రేషన్ షాపులను బందును రాష్ట్ర అధ్యక్షుని పిలుపు మేరకు విజయవంతం చేయాలని శుక్రవారం రేషన్ డీలర్ల మండలాధ్యక్షులు గొర్రె వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాస్ యంత్రాల అనుసంధానానికి కొత్త వెయింగ్ మిషన్‌ల యొక్క నాణ్యత లోపాల కారణంగా డీలర్లు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల కొరకు యూనిట్‌కు 15 కేజీల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న సమయంలో బ్లూటూత్ ద్వారా మిషన్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే వాటిని తొలగించాలన్నారు. రేషన్ షాపులలో పెట్టినట్లుగా గోదాం పాయింట్లలో ఈ పాస్ బయోమెట్రిక్ విధానం లేకపోవడం వలన షాపులలో దించుకున్న బియ్యం తక్కువ వస్తున్నందున వాటిని డీలర్లు కార్డు దారులకు పంచడంలో తీవ్ర నష్టాలను గుర్తించి వెంటనే గోదాం పాయింట్లలో ఈ పాస్ బయోమెట్రిక్ సిస్టంను ప్రవేశపెట్టడం మొదలగు సమస్యలు ప్రభుత్వానికి గౌరవ సివిల్ సప్లై కమీషనర్‌కు తెలియచేసే విధంగా మండల రేషన్ డీలర్ల అందరు షాపును బందుచేసి విజయవంతం చేయాలన్నారు.



## కన్నుల పండుగగా రాఖీ పండుగ

*మరిపెడ, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని శుక్రవారం కన్నుల పండుగగా జరుపుకున్నారు. మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో రాఖీ పౌర్ణమి సందడి కనిపించింది. ప్రేమ, ఆప్యాయతలతో పుట్టింటికి వచ్చి అన్నాతమ్ములకు రాఖీలు కట్టారు. అనంతరం వారు ఇచ్చిన కానుకలను స్వీకరించారు. రాఖీలు కట్టేందుకు వివిధ ప్రాంతాలకు వెళ్లే మహిళలతో ఆర్టీసి బస్సులే కాకుండా ప్రైవేట్ వాహనాలు కూడా కిక్కిరిసిపోయాయి. బస్టాండు మహిళలతో కిటకిటలాడిపోయింది. రాఖీలు అమ్మే దుకాణాలు, మిఠాయి దుకాణాలు, వస్త్ర దుకాణాల్లో గిరాకి పెరిగిపోయింది.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాఖీ వేడుకలు



ఖిలావరంగల్, ఆగష్టు 12, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో రక్షాబంధన్ సందర్భంగా వరంగల్ శివానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాఖీ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పోరేటర్లు అధికారులు, ఇతర సంఘాల మహిళలు పార్టీ అనుబంద సంఘాల మహిళలు, ఆర్పీలు, బ్రహ్మ కుమారీలు, నియోజకవర్గంలోని మహిళలు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు అన్నయ్య చెల్లల అనుబంధానికి తమ అప్యాయతకు గుర్తుగా తూర్పు ఎమ్మెల్యే నరేందర్ అన్నకు రాఖీలు కట్టారు. అలాగే స్నేహానికి అనుబంధానికి విలువలు ఇచ్చే నాయకునిగా ఒక గొప్ప అన్నగా ఎమ్మెల్యే నరేందర్ దంపతులు నూతన పట్టు చీరలనువారికి బహూకరించి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమీఅనిఅన్నారు. అక్కా చెల్లెళ్లకు అన్న తమ్ముడు ఊపిరి ఉన్నంతవరకు వారికి రక్షగా ఉండాలని రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారని, అంతేకాకుండా పేదింటి ఆడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మి లాంటి గొప్ప పథకాన్ని అమలుచేస్తున్న ఘనత భారతదేశంలో కేసీఆర్‌కే దక్కుతుందనినన్ను ఆప్యాయంగా ఆదరించి ప్రతి సంవత్సరం రాఖీలు కట్టే ఆడబిడ్డలకు ఒక అన్నలా తాను అన్ని విధాలుగా అండగా నిలుస్తానని, ముఖ్యంగా తనపై ప్రేమతో రాఖీలు కట్టిన సోదరిణిలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు, వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈ వేడుకల్లో వరంగల్ నగర పాలక డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పోరేటర్లు గందే కల్పన నవీన్, ముష్కమల్ల అరుణ సుధాకర్,పల్లం పద్మ రవి, పోశాల పద్మ స్వామి గౌడ్, భోగి సువర్ణ సురేష్ పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

### అడిషనల్ కలెక్టర్‌కు రాఖీ కట్టిన సబ్ రిజిస్ట్రార్

ములుగు, ఆగష్టు 12, ప్రభాతవార్త :



అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల ప్రేమాను రాగాలకు ప్రతీక రక్షాబంధన్ అన్ని ములుగు సబ్ రిజిస్ట్రార్ అన్నారు. రాఖీ పండుగను పురస్కరించు కొని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్‌కు సాంప్రదాయ పద్ధతిలో బొట్టుపెట్టి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా అడ్మిషనిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయ భాస్కర్, సూపరిండెంట్ రాజ్ ప్రకాశ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, బండారుపల్లి బాలుర గురుకులం పాఠశాలలోని విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతిలో బొట్టుపెట్టి రాఖీ కట్టారు.

## కస్తూర్బా గురుకులంలో రక్షాబందన్ వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో రక్షాబందన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు గురుకులం స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఆద్వర్యంలో చేపట్టిన వేడుకలను వైస్ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జెడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, జున్నుతుల రాంరెడ్డి కంది కృష్ణచైతన్యలు ముఖ్య అతిథజగా పాల్గొన్నారు. వారు బాలికలతో రక్షాబందన్ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వైస్ఎంపిపి మాట్లాడుతూ ప్రేమ, అప్యాయత, అన్నాదమ్ముల్లు, అక్కాచెల్లెల్ల అప్యాయానికి రక్షాబందన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు సోదరభావాన్ని పెంచుకుంటూ చదువులు కొనసాగించాలన్నారు. చదువుల్లో పోటిపడుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కాగా విద్యార్థులకు ఆట వస్తువులు ఉచితంగా అందిస్తామని యువ నాయకుడు కృష్ణచైతన్య పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, పసునూరి యాకూబ్, జంగిలి కిరణ్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు సాగర్, నవీన్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌కు రాఖీ కట్టిన వైఎస్ షర్మిల



భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త

వైఎస్సార్ తెలంగాణ పార్టీ ప్రజా ప్రస్తానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం కొడంగల్ నియోజక వర్గం కోస్గీ మండలం చేరుకుంది. ఈ సందర ంగా వైఎస్ షర్మిల జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్‌కు రాఖీ కట్టి స్వీట్ అందజేశారు. గత 8 ఏళ్లుగా క్రమం తప్పకుండా వైఎస్ షర్మిల రాఖీ కట్టడం జరుగుతుందని, కుటుంబ సభ్యుడిగా భావించినందుకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు.

## రాఖీ కట్టించుకున్న డాక్టర్ సతీష్ కుమార్

పోచమ్మమైదానం, ఆగష్టు 12, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ జిల్లలోని ఎంజీఎం ఆస్పత్రిలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ట్రాన్స్ జెండర్స్‌తో రాఖీ కట్టించుకొని సమాజానికి ఒక కొత్త సందేశాన్ని అందించారు. ఎంజీఎం హాస్పటల్‌లోని ఎస్టీఐ ఉద్యోగి డాక్టర్ కీర్తి సతీష్ కుమార్ ఆడా మగ అనే లింగ బేధం లేకుండా మానవత్వం కలిగిన నిండు మనసుతో మసలుకోవడం ప్రధానం అన్నారు. సమాజంలో లింగ వివక్షత చాలా దారుణం అని ప్రస్తుతం సమాజంలో రోజు రోజుకు మనుషుల మద్య ప్రేమానుబంధాలు, కుటుంబ విలువలు తగ్గిపోతున్నాయని డబ్బుకే ప్రాధాన్యత పెరిగిపోతున్నదని ఇది చాలా దురదృష్టకరమణి సాటి మనిషిని ప్రేమించలేని మానవ జన్మ వ్యర్థమని ఆయన అన్నారు. మనుషులను మనుషులుగా గౌరవించుకుంటూ సమాజంలో వివక్షత లేని మానవ సంబంధాలు బలపడేలా సమాజానికి మ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ కీర్తి సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్ణిమ రెడ్డి, రిమ్షా తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్టీల్ పెంట్రింగ్ షాపు ప్రారంభం



దుగ్గొండి, ఆగస్టు 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలో అయ్యప్ప స్టీల్ సెంట్రింగ్ షాపును నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు స్టీల్ సెంట్రింగ్ షాపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు రుణం పొందిని షాపును ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదగిరి సుభాకర్, రెజ్లింగ్ అసోసియేషన్ వరంగల్‌జిల్లా అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్, హన్మకొండ జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి అశోక్‌కుమార్, రెజ్లింగ్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎండి.ఖరీం, రెజ్లింగ్ కోచ్ రాజు, హన్మకొండ జవహార్‌లాల్‌స్టేడియం సూపరిండెంట్ కిషోర్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోట రాజు, బైగాని రఘు, పొగాకు బాలకృష్ణ, లింగమూర్తి, జమాల్‌పాషా, జంగిలి రవి, కొల్లూరి మోహన్‌రావు, యాదగిరి సమ్మయ్య, రాజేష్,యాదగిరి మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్‌ఫర్సన్





భూపాలపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పర్వదినం సందర్భంగా జెడ్పీ చైర్‌ఫర్సన్ తన పుట్టింటికి వెళ్లి సోదరుడు కనకరాజుకు రాఖీ కట్టి సోదరునిపై ఉన్న ప్రేమాభిమానాన్ని చాటుకున్నారు.

అదేవిధంగా తన వెంట నిత్యం భద్రత కల్పించే అంగరక్షకుడు శ్రవణ్‌కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## లింగగిరిలో జంజరం పూజా వేడుకలు

చెన్నారావుపేట , ఆగస్టు 12, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో జంజరం పూజా వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు గ్రామంలోని శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయంలో పద్మశాలి కులబాందవులంతా జంజరం వేడుకలు చేపట్టారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ యొక్క ఆరాధ్య దైవాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్, సుధాకర్, అశోక్, వన్నాల మోహన్, స్వామి పాల్గొన్నారు.



## టీడీపీ నియోజకవర్గ ఇంచార్జిగా రామిని హరీష్

ప్రభాతవార్త , జనగామ :



తెలుగుదేశం పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జిగా జనగామకు చెందిన రామిని హరీష్ శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా రామిని హరీష్ తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి అభినందనలు తెలుపుతూ తనపై నమ్మకంతో అప్పగించిన నాయకత్వాన్ని పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయకుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బక్కిన్ని నర్సింహులుకు ధన్యవాధాలు తెలిపారు.

## దళితుల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా దళిత బంధు పథకం

### వరంగల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు ఆరూరి రమేష్



వరంగల్, ఆగష్టు 12, ప్రభాతవార్త

దశాబ్దాలుగా సామాజిక వివక్షకు, అణచివేతకు గురైన దళితులను ఆర్థిక సాధికారత, స్వావలంబన సాధించి సమాజంలో ఉన్నతంగా జీవించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. దళితబంధు పథకం ద్వారా స్వయం ఉపాధి కోసం వరంగల్ కరీమాబాద్‌లో పర్వతగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన జేరిపోతుల కార్తీక్ ఏర్పాటు చేసుకున్న సూపర్‌మార్కెట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత బంధు పథకంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని వ్యాపారాన్ని సక్రమంగా నిర్వహించుకోవాలని ఉపాధి పొందటమే కాకుండా మరో పది మందికి ఉపాధి కల్పించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని దళితులు టీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్

### ఆడపిల్లలకు అండగా నిలవాలని యువతకు సూచనలు

### సోదరి బావాన్ని చాటిన జడ్పీటీసీ చాడ సరిత

### ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్

వేలేరు, ఆగష్టు 12, ప్రభాతవార్త

అన్నా చెల్లెలి అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుకుంటామని జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ పేర్కొన్నారు. జడ్పీటీసీ చాడ సరితా విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలేరు మండల కేంద్రంలో నిర్వహించిన జాతీయ సమైక్యతా రక్షాబంధన్ వేడుకల్లో జడ్పీచైర్మన్ సుధీర్ కుమార్ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి రోజున జాతీయ సమైక్యతా రక్షాబంధన్ కార్యక్రాన్ని ఏర్పాటు చేసి సుమారు వంద మంది అన్నలకు రాఖీ కట్టే కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఎవరూ చేపట్టని విధంగా వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టి సోదరి, వేలేరు జడ్పీటీసీ చాడ సరితీ విజేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ సంస్కృతిలో భాగమైన రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ మన సంస్కృతి సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. స్వామి వివేకానంద, చత్రపతి శివాజీ మహారాజ్‌లను స్పూర్తి దాయకంగా తీసుకొని యువకులు ఆడపిల్లలకు అండగా, రక్షణకవచంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భీమదేవరపల్లి జడ్పీటీసీ వంగ రవి, ఎంపీడీఓ రవీందర్, కో ఆప్షన్ సభ్యులు జానీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కట్టిన ఎంపీపీ మేకల స్వప్న



ఎల్కతుర్తి, ఆగష్టు 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షతన రీఖీ కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు ఎంపీపీమేకల స్వప్న మహిళా విభాగం నాయకులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజున ముఖ్యమంత్రి చిత్రపటానికి రాఖీ కట్టే కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, మాజీ అధ్యక్షురాలు మేకల కోమల సింగిల్ వండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ వైస్‌ఎంపీపీ తంగడ నగేష్ ఎంపీటీసీలు అధ్యక్షులు కడారి రాజు రైల్వే బోర్డు మెంబర్ ఎళ్తూరి స్వామి పిట్టల మహేందర్ ఎంపీటీసీ బొంకూరి రజిత దండేపల్లి గ్రామ అధ్యక్షులు దేవేందర్ రావు, టీఆర్ఎస్ నాయకులు అల్లకొండ రాజు జూపాక జడ్సన్ మంతుర్తి కొమురయ్య మహిళా నాయకులు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సాకరాసికుంట కల్వర్టు పనులు వెంటనే ప్రారంభించాలి

### రెండో రోజు దీక్షలో తూర్పు బీజేపి శ్రేణులు

### వరంగల్ తూర్పు ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు




వరంగల్, ఆగష్టు 12, ప్రభాతవార్త

సాకరాశి కుంట కల్వర్టు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని భారతీయజనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ కుసుమ సతీష్ ఆధ్వర్యంలో చేస్తున్న రెండవ రోజు నిరాహార దీక్షలు జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేషన్ అధికారులు వారు కల్వర్టు నిర్మాణం నిలిచిపోయేసరికి ఉర్సు కరీమాబాద్ రంగసాయిపేట వచ్చిపోయే ప్రధాన రహదారి అవసరం లేకున్నా కమీషన్ల కోసం కక్కుర్తి పడి కల్వర్టు నిర్మాణం చేపట్టి రోడ్డును ధ్వంసం చేసి నిర్మాణం చేపట్టకుండా అధికారులు ఎమ్మెల్యే మేయర్ కార్పోరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఈ ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అనానరు. ఈ దీక్షకు ఆటో కార్మికులు సంఘీభావం తెలుపుతూస్థానిక మహిళలు రాఖీలు కట్టారు. ఈరహదారి ఉండడం వల్ల కల్వర్టు నిర్మాణం వెంటనే ప్రారంభించాలన్నారు. జీడబ్ల్యూఎంసీ మున్సిపల్ ఇంజనీర్ల నిర్లక్ష్యంపై అధికారులు తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఇతరుల ద్వారా పనులు చేయించడం చేతగాని ఎమ్మెల్యే కార్పొరేటర్లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో నిలిచిన అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలని లేని పక్షాన భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. 2వ రోజు రిలే నిరాహార దీక్షలో 33వ డివిజన్ అధ్యక్షులు కొంక భాస్కర్, ప్రధాన కార్యదర్శి బాకం శంకర్ మడిపల్లి నాగరాజు, మంద బాబురావు, పుప్పల శ్రీనివాస్, కుసుమ శ్రీను, పుప్పాల రాజేందర్; మాదాసు రాజు, మాచర్ల దీన్ దయాల్, కోట సతీష్, కోమాకుల నాగరాజు, పోలేపాక మార్టిన్ లూథర్, బండారు కళ్యాణి, గజ్జల కావ్య, బండి సుజాత, పుప్పాల శ్రీనివాస్, కూచన క్రాంతి కుమార్, పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కట్టిన కార్పోరేటర్

పోచమ్మమైదానం, ఆగష్టు 12, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్‌లో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేనినరేందర్ ఆదేశానుసారం 12వ డివిజన్ కార్పోరేటర్ కావటి కవిత రాజు ఆధ్వర్యంలో అన్న చెల్లి ఆప్యాయతకు ప్రతి రూపమైన రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని 12వ డివిజన్ లో కేసీఆర్ చిత్రపటానికి స్థానిక కార్పోరేటర్ కావటి కవిత రాజు యాదవ్ మహిళలు రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్పోరేటర్ మట్లాడుతూ ప్రతి మహిళకు అనేక సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ పెద్దఅన్నలా ఆదుకుంటున్నాడని ప్రతి మహిళ కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కట్టాలని ఆమే స్థానిక మహిళలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ ఆర్ ప్రతిభ, ఆర్‌పిలు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.






## సీఎం చిత్ర పటానికి రాఖీ కట్టిన టీఆర్ఎస్ సోదరీమణులు



భీమదేవరపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త

సీఎం చిత్రపటానికి టీఆర్ఎస్ సోదరీమణులు రాఖీ కట్టి రక్షాబందన్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెలంగాణ స్థూపం దగ్గర మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రక్షాబంధన్ కార్యక్రమానికి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ ముఖ్య అతిథిగా హాజరై సీఎం చిత్రపటానికి రాఖీ కట్టి అనంతరం స్వీట్లు పంపిణీ చేసి రక్షాబంధన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ ఏజ్రా జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్ మండల టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సత్యవతి బాలమని తదితర టీఆర్ఎస్ మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడం రన్ ప్రారంభించిన సర్పంచ్, కార్యదర్శి



ఎల్కతుర్తి, ఆగష్టు 12, ప్రభాతవార్త

మండలంలోని దామెర గ్రామంలో 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 75 సంవత్సరాల వజ్రోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాల్లో వజ్రోత్సవాలు చేసుకుని వన విహార్‌లో మొక్కలను నాటి అనంతరం దామెర కార్యదర్శి మిల్కురి గణపతి సర్పంచ్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రీడం రన్‌ను 2 కిలోమీటర్ల వరకు రన్నింగ్‌లో పాల్గొన్న వారికి బహుమతులు కూడా ప్రధానం చేసినట్లు వారు తెలిపారు వారిలో ప్రథమ ద్వీతీయ తృతీయ కాగా వారిలో సాయికిరణ్, శ్రీకాంత్ ప్రశాంత్‌కు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ రన్నింగ్‌లో మొత్తం పది మంది పాల్గొన్నట్లు కార్యదర్శి సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రేమలత త్రివేణి శ్యామల కౌసల్య గ్రామ వార్డు సభ్యులు ఉపసర్పంచ్ గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొని విజవంతం చేశారు.

జనగామ వార్త

# జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు

**ప్రభాతవార్త కల్చరల్ , జనగామ :**
రక్షాబంధన్ వేడుకలను పురస్కరించుకొని జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రజలు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకలలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత ఆంజనేయ సహిత ఆలయంలో ఉదయం సంతోషిమాత అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్ది భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. అనంతరం ఆలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకలను నిర్వహించుకున్నారు.

**ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన చైర్‌పర్సన్...**
రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులున్నారు.

**కొడకండ్లలో...**
లక్ష్మక్కపల్లి గ్రామ సర్పంచ్ పుస్కూరి శోభారాణి, సంపత్‌ల ఆధ్వర్యంలో గ్రామంలో రక్షాబంధన్ వేడుకలను గ్రామ పంచాయితి ఆవరణలో నిర్వహించి సీఎం కేసీఆర్ చిత్రపటానికి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవరుప్పులలో...**
తెరాస పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా టీఆర్ఎస్ శ్రేణులు గ్రామ పంచాయితీ కార్యాలయాల ముందు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి ఘనంగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, జెడ్పీటీసీ పల్లా భార్గవి, ఎంపీపీ బస్వ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తిలో...**
రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా జంజాల పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో పద్మశాలీలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్ నివాసం నుంచి స్వామి వారికి పట్టు వస్త్రాలను, పూజా సామాగ్రిని తీసుకొని మేల తాళాల మధ్య గ్రామ పురవీధుల మీదుగా ఊరేగింపుగా తిరుగుతూ ఓంకారేశ్వర స్వామి (పంచ గుళ్లు) ఆలయానికి చేరుకోగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఓంకారేశ్వర స్వామి ఆలయంలోని భక్త మార్కండేయకు చెందిన అర్చకులు గంగు రఘుశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శ్రీసోమనాథ ఆలయంలో రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో పోపా జిల్లా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ కాటబత్తిని రమేష్, డాక్టర్ మేడారం సుధాకర్, పాము శ్రీనివాస్, పెద్దూరి శ్రీను, కూరపాటి సుదర్శన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొనా న్నరు.

**జాఫర్‌గడ్‌లో...**
జాఫర్‌గడ్ మండల వ్యాప్తంగా ప్రజలు, టీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అక్కా తమ్ముడు, అక్కా చెల్లెలు రాఖీలు కట్టుకొని మిఠాయిలు పంచుకొని పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**రఘునాథపల్లిలో...**
**కేసీఆర్ చిత్రపటానికి రక్షాబంధన్...**
ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు స్టేషన్‌ఘణపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ నేతృత్వంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర సంక్షేమంపై టీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధిని ప్రత్యేకంగా తెలియజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు దొనికెల రమాదేవి, మండల సోషల్ మీడియా ఇంచార్జి తిప్పారపు రమ్య, తాటికొండ వెంకటేష యాదవ్, శాగ కుమార్, ఎడ్ల దుర్గా ప్రసాద్, కేమిడి రాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం లింగాలఘనపురం మండలం టీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో జనగామ చంపక్‌హిల్స్‌లోని మాతాశిశు సంక్షేమ ఆసుపత్రిలో ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా అప్పుడే పుట్టిన బాలింత శిశువుకు కేసీఆర్ కిట్‌ను అందించి, రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగాలఘనపురం మండల సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక స్వప్న, విష్ణు, రఘునాథపల్లి మండలానికి చెందిన చీటకోడూరు ఉమ, లింగాలఘనపురం మండలం కల్లెం గ్రామానికి చెందిన దిశ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.











# టీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

## గులాబికండువా కప్పి స్వాగతించిన మంత్రి దయాకర్‌రావు



**ప్రభాతవార్త , దేవరుప్పుల :**
దేవరుప్పుల మండలం చిన్నమదూరు, రాంబోజి గూడెం గ్రామాలకు చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం టీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ మేరకు మంత్రి దయాకర్‌రావు కాంగ్రెస్ శ్రేణులకు గులాబి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలోనే టీఆర్ఎస్ లాంటి పార్టీ ఎక్కడా లేదన్నారు. పార్టీ ప్రతి కార్యకర్తకు పార్టీ సొంతంగా భీమా చేసి ఏ కారణంతోనైనా చనిపోయినా రూ.2లక్షల ఉచిత భీమాను అందిస్తున్న ఏకైక పార్టీ టీఆర్ఎస్ పార్టీ అన్నారు. కంటికి రెప్పలాగా కార్యకర్తలను కాపాడుకునే గొప్ప నాయకత్వం ఉన్న పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి సముచిత గౌరవం, గుర్తింపు లభింస్తుందన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి, సంక్షేమ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత యాదయ్య, మేడ అంజయ్య, గజ్జెట మల్లయ్య, చింతల రవి, మేడ నరేష్, మల్లెపాక భాస్కర్, నాంపల్లి నారాయణ, మల్లెపాక నర్సయ్య, పగిడం నర్సయ్య, గజ్జెల ఆంజనేయులు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు ఆకర్షితులు కావోద్దు..



**ప్రభాతవార్త , జనగామ:**
యువత డ్రగ్స్‌కు ఆకర్షితులు కావొద్దని, సన్మార్గంలో పయనిస్తూ ఉత్తమపౌరులుగా కొనసాగాలని జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి రవీందర్ కోరారు. శుక్రవారం యశ్వంతపూర్ గ్రామంలోని ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహంలో నిర్వహించిన సమావేశంలో డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నిషేదంపై వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి, డ్రగ్స్ నిషేదంపై నినాదాలు చేశారు. విద్యార్థులు డ్రగ్స్ నిషేదానికి ఉద్యమంలా పనిచేస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటామని, తోటి యువత సన్మార్గంలో పయణించేందుకు అవగాహన కల్పిస్తామని కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జనార్థన్, హెడ్ కానిస్టేబుల్ అఫ్జల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్‌నాయక్ పుట్టిన రోజు వేడుకలు

**కారేపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త**
బిజెవైఎం రాష్ట్ర ప్రచారకన్వీనర్ ఖమ్మం జిల్లా ఇంచార్జి కె మోహన్‌నాయక్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కారేపల్లిలో మండల బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి నాయకులు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దనసరి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి మేకల మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, మండల అధ్యక్షులు మెరుగు శ్రీను, ఉపాధ్యక్షులు చిరునోముల రామారావు, బి దిలీప్‌కుమార్, సూరపాక జ్యోతి, తురక నారాయణ, బూక్యా సుజాత, తురక అనిల్, ఈసం భాస్కర్, వరప్రసాద్ పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలుచేరుకోవాలి ఏసీపీ డి రఘుచందర్

**ప్రభాతవార్త , స్టేషన్‌ఘణపూర్ :**
విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని స్టేషన్‌ఘణపూర్ ఏసీపీ డి రఘుచందర్ పిలుపునిచ్చారు. స్టేషన్‌ఘణపూర్ మండలంలోని శివునిపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలలో పాల్గొని విద్యార్థినీలతో రాఖీ కట్టించుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ విద్యార్థినులకు రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ముఖ్యంగా 75వ స్వాతంత్ర్య వ జ్రోత్సవాల గురించి అవగాహన పరిచారు. అదేవిధంగా విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువకొని రాష్ట్రానికి చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘణపూర్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తహశిల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, పంచాయితి కార్యదర్శులు ఏదునూరి సత్యనారాయణ, చిరంజీవి, పాఠశాల అధ్యాపకులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్ఏల హామీలను నెరవేర్చండి సీఎం సార్

## జిల్లా జాక్ చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్




**ప్రభాతవార్త , స్టేషన్‌ఘణపూర్ :**
అసెంబ్లీ వేధికగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన వీఆర్ఏల పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్టేషన్‌ఘణపూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన వీఆర్ఏల నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏల సమ్మె 19రోజులకు చేరుకున్నా ప్రభుత్వం వారి సమస్యలపై, పే స్కేల్స్‌పై స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం సమ్మెలోనే రాఖీ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలేపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిశాల శివ, రమ్యజ్యోతి, రాజేశ్వరి, రాజేష్, అభి, నాగరాజు, వెంకట్రాజం, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

కాటారం, ఆగస్టు 12, ప్రభాతవార్త

కాటారం మండలంలో రాఖీ పండుగ పర్వదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని వ్యాపార సముదాయం అంతా ఒక్కసారిగా సందడిగా మారింది. ఉదయం తెల్లవారిందే దగ్గరి నుండి ప్రతి ఒక్కరూ బట్టలు, పూలు, రాఖీలు, స్వీట్లు కొనుగోళ్లలో సందడి చేశారు. మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. కాటారం మండలకేంద్రంలోని పోలీస్ ఠాణాలో డిఎస్పి బోనాల కిషన్, సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐలతో పాటు సిబ్బందికి మహిళా కానిస్టేబుళ్లు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో మండలకేంద్రం అంతా జనసంద్రంగా మారి పండుగ వాతావరణాన్ని తలపించింది. అక్క, చెల్లెల్లు సోదరులపై ఉన్న ప్రేమాభిమానాన్ని చాటుకున్నారు. రాఖీ రక్ష ఓ పవిత్రమైన బంధం లాంటిదని, భద్రతతో కూడిన రక్ష కంకణం లాంటిదని, రాఖీ రక్ష ఒకరి మధ్య ఒకరికి శాంతి సమరస్యం వెల్లివిరిసేలా చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమాలల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



**మల్హర్‌లో..**

మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నుంచి రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అక్కా చెల్లెలు, అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. శ్రావణ శుక్రవారం కావడంతో మండలకేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మండలంలోని కొయ్యూర్‌లో పర్యటించిన పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో రాఖీ పండుగ గొప్ప ఆచారమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహాముత్తారంలో..**

మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెదలాలనే సందేశాన్ని తెలియజేయడమే రక్షాబంధన్ ఉద్దేశ్యమని పలువురు వక్తలు కొనియాడారు. ప్రతి ఒక్కరూ విలువలను కాపాడుకుంటూ సద్గుణాలతో ఉన్నతంగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా పార్టీల నాయకులు, సేవాతత్పరులు, ప్రజలు పాల్గొన్నారు.

# మల్హర్‌రావు సేవలు మరువలేనివి

**-పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మల్హర్‌రావు, ఆగస్టు 12, ప్రభాతవార్త



దివంగత నేత బెల్లంకొండ మల్హర్‌రావు సేవలు మరువలేనివని టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం మండలంలోని కొయ్యూర్ చౌరస్తాలో మల్హర్‌రావు 72వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పుట్ట మధు మట్లాడుతూ..కనీస సౌకర్యాలు అప్పటి తాడిచర్ల మండలంలోని అనేక మారుమూల గ్రామాల్లో రోడ్డు, విద్య, వైద్యం, విద్యుత్ వంటి అనేక సౌకర్యాల లక్ష్యనకు కృషి చేశారని, వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, టిఆర్ఎస్ మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, యూత్ నాయకులు హరీష్, నాయకులు యండి తాజొద్దీన్, వాల యాదగిరి రావు, బత్తుల తిరుపతి, సింగిల్‌విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వర్ రావు, సమ్మిరెడ్డి, బాపు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి రాఖీలు కట్టిన విఆర్ఏలు

కాటారం, ఆగస్టు 12, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఏలు చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారంకు 19వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం ముందర మహిళా విఆర్ఏలు ప్రజలకు రాఖీలు కట్టి తమ పోరాటానికి మద్దతు తెలుపాలని నిరసన తెలిపారు. అనంతరం సిఎం కేసిఆర్ చిత్రపటానికి రాఖీ కట్టి మహిళా విఆర్ఏలు తమని సోదరిలుగా భావించి పేస్కేలు, అర్హులకు పదోన్నతుల జిఓ విడుదల చేసి రాఖీ పండుగ కానుకగా ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈనిరసన కార్యక్రమంలో విఆర్ఏల జిల్లా మహిళా అధ్యక్షురాలు రాసమల్ల రమాదేవి, జిల్లా కో-చైర్మన్ బందెల జాతేందర్, మండల చైర్మన్ పట్టి లక్ష్మయ్య, మండల కో-కన్వీనర్ పప్పుల లక్ష్మి, శ్రీకళ, కళ, ఇందిరమ్మ మరియు మండల విఆర్ఏలు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రేగొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త



మదంలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందర సిఎం కేసిఆర్ చిత్రపటానికి ఉపాధి సిబ్బందితో పాటు ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవడం పట్ల మండల అధ్యక్షుడు సావాటి రమేష్‌తో పాటు మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు సిఎం కేసిఆర్‌కు, మంత్రులకు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మధు, రాజు, స్రవంతి మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ముదువు చిరంజీవి, పర్వ శ్రీను, ముదువు హరికృష్ణ, కొమరాజు రవీందర్, సుమలత, భాను రవీందర్, సుంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

మల్హర్‌రావు, ఆగస్టు 12, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజ్‌పల్లిలో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన కాటం రఘుపతి రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించి ఓదార్చారు. రఘుపతి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈపరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస రావు, జాగిరి హరీష్, యండి తాజొద్దీన్, గుమ్మడి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ జెండాల పంపిణీ

కాటారం, ఆగస్టు 12, ప్రభాతవార్త

స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బిజెపి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోడె శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని దామెరకుంట గ్రామంలో ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..స్వాతంత్ర వజ్రోత్సవ ఉత్సవాల్లో ప్రతి ఇల్లు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివని, పుట్టిన దేశం కోసం సేవ చేయడానికి కలిసికట్టుగా అందరూ పని చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు గోనె రాజిరెడ్డి, పర్వతాలు, పెంట మధు, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాకు అవమానం

**- వైరల్ కావటంతో సరి చేసిన సిబ్బంది**

జూలూరుపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త

జూలూరుపాడులోని సహకారసంఘం కార్యాలయంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా కార్యాలయంపై సిబ్బంది జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. జెండాలోని కాషాయం రంగు పైకి ఉండేటట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా తిరగలగా ఆకుపచ్చరంగు పైకి, కాషాయం రంగు క్రిందకు వచ్చేలా కట్టారు. అధికారుల నిర్లక్ష్యంతో సిబ్బంది చేసిన ఈ పని వల్ల జాతీయ జెండా తిరగలగా రెపరెపలాడు తుండటం చూసిన ప్రజలు నివ్వెర పోయారు. ఈ నోటా ఆ నోటా జెండాకు అవమానం జరిగిందనే సమాచారం బయటకు రావటంతో సిబ్బంది అప్రమత్తమై జెండాను సాయంత్రానికి సరిచేశారు.



# విధుల్లో చేరిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు

కాటారం, ఆగస్టు 12, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు కాటారం మండల ఫీల్డ్ అసిస్టెంట్లు డిఆర్‌డిఓ పిఓ సమక్షంలో మరియు కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు సమక్షంలో గ్రామ పంచాయ తీలకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో చేరినట్లు ప్రకటించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొంగిరి రాజేష్, గజ్జల రాజమణి, ధర్మపురి మురళి, ఎస్.తిరుపతి, సురేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వైభవంగా జంజ్యధారణ, రాఖీ వేడుకలు



**భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త:** పరస్పర మైత్రి కోసం నిర్వహించుకునే రక్షా భంధన్ కార్యక్రమంను జయశంకర్ భూపాలపల్లి పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యంలో ఆదివారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 1000 క్వార్టర్స్ వద్ద భార్గవ పద్మశాలి పరపతి సంఘం, సుభాస్‌కాలనీ ఆదర్శ పద్మశాలీ సంఘంల ఆద్వర్యంలో నిర వ్యహించిన కార్యక్రమంలో పద్మశాలీ కులస్తులు జంజ్ర్యధారణను వేద పండితుల మంత్రోచ్చారణల మద్య నిర్వహించి వేసుకున్నారు. అనంతరం పరస్పర మైత్రి కోసం రాఖీలు కట్టి సోదరభావంను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాలకు చెందిన నాయకులు భీమనాదుని సత్యనారాయణ, కుసుమ క్రిష్ణమోహన్, దుబాసి రాజయ్యా, రాజశేఖర్, కూచన కిషన్ ప్రసాద్, శేరు కుమారస్వామి, మాటేటీ శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు



**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సాంఘీక సంక్షేమ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు స్వయం సహాయక సంఘాల సభ్యులు, శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలుర వసతి గృహంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలకు వెళ్లి రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని రాఖీలు కట్టి సోదరి భావాన్ని చాటుకున్నారు. అనంతరం సాంఘీక సంక్షేమ జిల్లా ఇంచార్జి అధికారి సన్యాసయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, తోబుట్టువులు లేకుండా ఉన్న విద్యార్థులు ఆవేదన చెందకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డెన్లు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## రజకులపై వివక్షత చూపుతున్న ప్రభుత్వాలు

**కారేపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త**

75 ఏళ్ల స్వాతంత్ర్యం లభించినా పాలకుల వివక్షతో రజకుల జీవన విధానంలో ఎలాంటి మార్పు రాలేదని వైరా నియోజకవర్గ ఇంచార్జి రేగళ్ల మంగయ్య విమర్శించారు జిల్లా మహాసభల ప్రచార కార్యక్ర మంలో శుక్రవారం కారేపల్లి క్రాస్‌రోడ్, విశ్వనాధపల్లి, కారేపల్లిలో ఆయన ప్రచారం నిర్వహించారు రజకుల అభివృద్ధి కోసం పాలకులు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, విద్యాసంస్తల్లో దోబీ కాంట్రాక్టులను వృత్తిదారులకే ఇప్పించాలన్నారు ఈ కార ్యక్రమంలో కె ఉపేందర్, దాసరి వెంకటేశ్వర్లు, ఎం వీరన్న, లాలయ్యా, వి సీతారాములు, ఎడారి వెంకన్న, భారతలక్ష్మీ, యాలాద్రి పాల్గొన్నారు

# అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ

**పండుగ సందర్భంగా రద్దీతో బస్టాండ్**

**పట్టణంలో కిక్కిరిసిన దుకాణాలు**

**భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త:** అనురాగానికి ప్రతీక అయిన రాఖీ పర్వదినంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం పండుగ వాతావరణం నెలకొంది. రాఖీ వేడుకలను జరుపుకోవటంలో భాగంగా ప్రధాన రోడ్డు జనసముద్రంగా మారింది. మెయిన్ రోడ్డులోని రాఖీ విక్రయ షాపులు, మిఠాయి దుకాణాలు, పూల కొట్టులు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. ఎక్కడ చూసినా మహిళలు, యువతులు విక్రయాలతో కనబడ్డారు. ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయటం కోసం వాహనాలను వినియోగించగా ప్రధాన రోడ్డు రద్దీగా మారింది. వాహనాలు లేని వారు బస్‌లలో ప్రయాణించే వారితో బస్టాండ్ ఆవరణ ప్రయాణికులతో సందడిగా మారింది. పట్టణంలోని పలు కాలనీలు, వాడలలో రాఖీ సందడి నెలకొంది. పట్టణంలోని కార్మిక వాడలలో సింగరేణి అధికారులు, కార్మికులు ఎంతో ఉత్సాహంగా రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గతేడాది కరోనా వైరస్ నేపద్యంలో ఇంటికే పరిమితమైన కుటుంబాలు ఈ సారి వేడుకలను అత్యంత ఉత్సాహంగా వైభవంగా జరుపుకున్నారు. కొన్ని వర్గాల వారు జంధ్ర్యదారణ కార్యక్రమంను నిర్వహించుకుని తమ భక్తీని చాటుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా వ్యాపార, వాణిజ్య సంస్థలు సందడిగా మారాయి.







## కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యే రాజీనామ చేస్తే అభివృద్ధి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఇల్లందు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ రాజీనామ చేస్తే నియోజకవర్గం అభివృద్ధి చేందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూక్య మంగీలాల్ నాయక్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజురాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ఈటల రాజేందర్ ఆ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసి ఉప ఎన్నికల్లో వెళ్లినందుకు ఎన్నికల పేరుతో దళిత బంధు పథకం ప్రవేశ పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన మునుగోడు శాసనసభ్యుడు కాంగ్రెస్ పార్టీకి,ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసి ఉప ఎన్నికలకు పోవడంతో 2018 నుండి పెండింగ్‌లో ఉన్న 10లక్షల పెన్షన్‌లు మంజూరు చేస్తానని సీయం ప్రకటించారని అన్నారు. హుజురాబాద్, మునుగోడు నియోజకవర్గాలను గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలతో గెలుపొందిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియా రాజీనామా చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవానాయక్, నల్లమాజు స్వప్న, దళ్‌సింగ్‌నాయక్, రెడ్యానాయక్, నరసింహారావు, పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



టేకులపల్లిలలో 87వ ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా విష్కరణ చేశారు. పలురువురు మాట్లాడారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఆవిర్భావించిందని నాటి నుండి భరతమాతను పరాయి పాలన నుండి విముక్తి కలిగించేందుకు వీరాచిత పోరాటం చేసి ఎంతో మంది అమరులయ్యారని తెలంగాణ సాయుధ పోరాటంలో సైతం క్రీయశీలకంగా పనిచేసేఇనటువంటి దేశంలో మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ గుగులోత్ రాంచందర్, నాయకులు ఎజ్జు భాస్కర్, శ్రీరాములు, వీరభద్రం, గుగులోత్ సోని, యువరాజు పాల్గొన్నారు.

## గ్రామాలలో రక్షాబంధన్ సందడి

**కారేపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త**

అన్నాచెల్లెళ్ల ఆప్యాయత అనుబందాన్ని తెలియజేసే రక్షాబంధన్ పండుగను శుక్రవారం సింగరేణి మండలంలో ఘనంగా జరుపుకున్నారు ప్రధానంగా గ్రామాలలో అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని ప్రతిబింబించే విధంగా సాంప్రదాయసిద్ధంగా మంగళహారతులు ఇవ్వటంతోపాటు చేతులకు రాఖీలు కట్టించుకుని తమ బంధాలను చాటుకున్నారు.

కారేపల్లిలో రాఖీ దుకాణాలతో సందడి నెలకొంది ఇతర ప్రాంతాల నుండి తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో కేఎల్ మహేంద్ర వర్ధంతి



**భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త** ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అద్యక్షుడు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) మాజీ అద్యక్షుడు సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రధాత కామ్రేడ్ కెఎల్ మహేంద్ర 15 వర్ధంతిని పట్టణంలోని కామ్రేడ్ కోమురయ్య భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర చిత్ర పటంకు బ్రాంచీ అసిస్టెంట్ సెక్రటరి మాతంగి రాంచందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్యాతరాజు సతీష్, హైమత్, చంద్రయ్యా, కోటిలింగం, శంకర్, మెరుగు రమేష్, రాంబాబు, శ్రీకాంత్ పాల్గోన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు




**భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త** ఏఐఎస్ఎఫ్ 87 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని కోమురయ్య భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు క్యాతరాజు సతీష్ జండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొత్కు ప్రవీణ్, జడల రాజేశ్వరి, వేముల శ్రీకాంత్, రాజేందర్, జంపాల పవన్, అరుణ్, వినయ్, సాయి, చరణ్, రాహుల్, క్రాంతి పాల్గోన్నారు.

## యువకుల అవగాహన పోటీ పరీక్ష సదస్సు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

ఈ నెల 14న ఇల్లందు పట్టణంలో పెన్షనర్స్ భవనంలో యువ కులకు అవగాహన పోటీ పరక్షల సద ్సు నిర్వహించబ డునని బిఎస్పీ నియోజకవర్గ అద్యక్షుడు బదావత్ ప్రతాప్ తెలిపారు. శుక్రవారం టేకులపల్లిలో గోడ పత్రిక ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులు, యువతి యువకులు ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగం పేరిగిపోతుందని, ఉద్యోగాలు లేక యువకులు కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నారని అన్నారు. బహూజన సమాజ్ పార్టీ చదువుకి ప్రాధాన్యత ఇస్తుందని, రాజ్యంలో ప్రజలు సంతోషముతో, అత్యుత్తమ ప్రమాణాలతో జీవితం గడుపుతున్నారని, నియోజకవర్గంలోని యువతి,యువకులు ఈ గోప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సదస్సులో పాల్గొన్నివిజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాంతారావు, రామస్వామి, లోకేష్, తులసమ్మ, నరేష్, సోను, కిరన్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి పెద్ద పీట

### - ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

*మరిపెడ, ఆగష్టు 12, ప్రభాతవార్త:*
రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సొసైటీ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా రైతు బంధు, రైతు భీమా, రైతులకు 24 గం॥లు విద్యుత్ సరఫరా, రైతు వేదికలు, రైతు కల్లాలను ఏర్పాటుచేసిన ఘనత కేసీఆర్దే అన్నారు. భీడు భూములుగా ఉన్న డోర్నకల్ నియోజక వర్గాన్ని కాళేశ్వరం జలాలలతో సస్యశ్యామలం ఆయ్యాయన్నారు. అనంతరం రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సీఎం కేసీఆర్ చిత్రపటానికి, ఎమ్మెల్యే రెడ్యానాయక్కు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్రావుకు ఎంపీపి గుగులోతు అరుణ రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, అచ్యుతరావు, మహేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర భారత వజ్రోత్సవాలలో రక్షాబంధన్

*కురవి, ఆగష్టు 12, ప్రభాతవార్త:*
స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా శుక్రవారం రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని ఎంపీడీవో సరస్వతి తహశీల్దార్ ఇమ్మాన్యుయల్కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షాబంధన్ సందర్భంగా అన్నాచెల్లెల బంధం విడదీయలేనిదని, మండల అధికారులు తోటి మహిళా అధికారుల పట్ల సోదరి భావాన్ని కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా బలపాలలోని హైస్కూల్ నందు వజ్రోత్సవాల సందర్భంగా 75 వచ్చే విధంగా విద్యార్థులను కూర్చోబెట్టి చూపరులను ఆకర్షింపచేసింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవీందర్ రావు, ఎస్సై రామునాయక్, ఏపివో యాకాంబ్రం, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపమ్మ, ఏఎన్ఎం నసీమా, అంగన్వాడీ కార్యకర్తలు కాళీశ్వరి, వినోద, మరియా, బివి. రమేష్, ప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## నేటి ర్యాలీకి తరలిరావాలి

### -ఆర్డీవో కొమురయ్య

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:*
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లు నేడు నిర్వహించే ర్యాలీకి ప్రజలు, విద్యార్థులు తరలించేందుకు కృషి చేయాలని ఆర్డీవో కొమురయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దార్ నాగభవానిలతో కలిసి ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు సెంటర్ల నుండి ఉదయం 10 గంటలకు తొర్రూరు బస్టాండు ప్రాంతానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, డిఎస్పీ సదయ్య, పట్టణ సిఐ సతీష్, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు ఉన్నారు.



## జాతీయ సమైక్యత రక్షాబంధన్

### - సబ్ జైలులో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

*ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:*
స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం, సబ్జైలులో జాతీయ సమైక్యతా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె. శశాంక, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్లకు వికలాంగులు, బాలసదనం పిల్లలు, బంజారా సేవాసమితి, విద్యాలయ పిల్లలు, ట్రాన్స్జెండర్లు రాఖీలు కట్టారు. జిల్లాలోని బయ్యారం, నెల్లికుదురు, కేసముద్రం, తాళ్లపూసపల్లి ప్రాంతాలకు చెందిన వికలాంగులు కలెక్టర్కు రాఖీలు కట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్నాచెల్లెల, అక్కాతమ్ముల అనురాగ బంధానికి, ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ అన్నారు. రక్షాబంధన్ వేళ వయస్సుతో సంబంధం లేకుండా కులమతాలు, బీద గొప్ప అన్న బేధం లేకుండా సోదరులు చల్లగా ఉండాలని, సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి పండుగలను జరుపు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, మహిళా శిశుసంక్షేమ ఇంచార్జి అధికారి నర్మద, సిడబ్ల్యుసి చైర్మన్ నాగవాణి, డా॥ పరికిపండ్ల అశోక్, బ్రహ్మకుమారి సుజాత, శివరంజని, యుగంధర్, సబ్ జైల్ సూపరింటెండెంట్, ఉన్నారు.



## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

### - బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:*
ఆజాదీ కా అమృత్ మహోత్సవం వేడుకలలో భాగంగా ఈ నెల 13 నుండి 15 వరకు దేశంలోనే ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీ నుండి పార్లమెంటు వరకు ఈ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించా జాతీయ సమైక్యతను చాటి చెప్పాలని, ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ సమైక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచందర్ రావు, వల్లపు వెంకటేశ్వర్లు, సురేందర్, పద్మ, సయ్యద్ రేష్మ, ఆకుల శ్రీనివాస్, పొదిల్ల నర్సింహారెడ్డి, మోతీలాల్ నాయక్, పసుపులేటి నవీక్ కుమార్, సిరికొండ సంపత్, ధారా ఇందుభారతి, పల్లె సందీప్, వీరమల్ల ప్రేమ్ కుమార్, జల్లి ప్రశాంత్, మల్లం యశ్వంత్, వంగ కుమార్, మాలోత్ బాలునాయక్, శ్రీకాంత్, నరేష్, మోహన్, రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కవి సమ్మేళనంలో పేరు నమోదు చేసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:*
ఈ నెల 16న నిర్వహించే కవి సమ్మేళనంలో పాల్గొనవలసిన కవులు, కళాకారులు ఈ నెల 14లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశాల మేరకు జిల్లాలోని కవులతో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో సాయంత్రం కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి సమాచారం కోసం 9100115688 సంప్రదించాలన్నారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:*
సమసమాజ స్థాపనే ధ్యేయంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన




విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ వీరభవన్లో ఏఐఎస్ఎఫ్ 87వ వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం ఉద్యమంలో పోరాడి స్వాతంత్ర్య హక్కులను భారత ప్రజలకు చాటి చెప్పిన సంఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చిలివేరు వికాస్, బయ్యా సాయి ప్రియ, వరుణ్, భరత్, సంజయ్, శ్రీనాధ్, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

### - యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు అన్యాయం జరిగే ప్రమాదముంటుందని, కార్పోరేట్ విద్యను ప్రోత్సహించే విధంగా శాస్త్రీయ విద్యకు గొడ్డలిపెట్టుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లాలోని వివిధ మండలాల సభ్యులు సంజీవ, బాలునాయక్, హస్సేన్, ప్రవీన్ కుమార్, హరి, ప్రసాద్, నాగేశ్వరరావు, సురేష్, రాంజీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## వజ్రోత్సవ వేడుకల్లో రాఖీ పండగ



పెద్దవంగర,ఆగష్టు 12, ప్రభాతవార్త

వజ్రోత్సవ వేడుకల్లో రాఖీ పండగ జరుపుకోవడం ఎంతో సంతోషకరమని జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంగాన్వాడి కేంద్రంలో రాఖీ పండగను పురష్కరించుకుని పిల్లలకు రాఖీ కట్టి,స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 75వ స్వాతంత్ర వెడుకలు ఘనంగా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, అంగన్వాడి సూపర్‌వైజర్ కవిత,టీచర్లు ,పిల్లలు తదితరులు పాల్గోన్నారు.

## దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలి

### బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : బిక్షపతి గౌడ్

నెల్లికుదురు, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టి,బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన బిక్షపతి గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేం ద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...బిసిల న్యాయమైన రీతిలో రిజర్వేషన్‌లు కల్పించడం కోసం ఇటీవల 9,10 చేపట్టిన తేదిల్లో హాలో బిసి చలో డిల్లి కార్యక్రమంలో బాగంగా డిల్లిలో పలు కేంద్రమంత్రులను,పలు ఎంపిలను కలిసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ...చట్టసభల్లో విద్య,ఉద్యోగ రంగాల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్ కలి ్పంచాలని,ప్రసుత్త నిర్వహిస్తున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని,కేంద్ర ప్రభుత్వం కేబినేట్‌లో ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లను చేసినట్లు తెలిపారు.బిసిలకు తగిన న్యాయం జరిగే వరకు బిసి సంఘం ఆధ్వర్యంలో గల్లి నుండి డిల్లి వరకు పోరాటాలు ఆగని ప్రభుత్వాలను హెచ్చరించారు.

## నూతన ఎస్సైకి సన్మానం




ప్రభాతవార్త , బచ్చన్నపేట :

బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నవీన్‌కుమార్‌ను వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్సై నవీన్ కుమార్ వాస్విక్ ఫౌండేషన్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకొని 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఫౌండేషన్ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు నూకల నర్సిరెడ్డి, రమేష్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, జనార్ధన్, రామకృష్ణ, నరేష్, శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి సొసైటి ఆధ్వర్యంలో ఫ్రీడమ్‌రన్



నెల్లికుదురు, ఆగష్టు 12,ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం శ్రీరామగిరి సొసైటీ ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని మొక్కలు నాటడంతోపాటు ఫ్రీడమ్‌రన్ కార్యక్రమాలను నిర్వహించినట్లు శ్రీరామగిరి పిఏసిఎస్ సొసైటీ చైర్మెన్ గుండ వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కలు నాటడం,ఫ్రీడమ్‌రన్ కార్యక్రమాలను తాను జెండా ఊపి ప్రారంభించగా,ముఖ్య అతిధులుగా శ్రీరామగిరి సర్పంచ్ డొనికెన జ్యోతి శ్రీనివాస్,ఏఓ నెలకూర్తి రవీందర్‌రెడ్డిలు పాల్గొని ఈ కార్యక్రమాల అనంతరం రక్షభందన్ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపోందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం చాల గొప్పది అన్నారు.స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మహనీయులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ భావి తరాలకు ఈ స్పూర్తిని అందించాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మద్దెల సమ్మయ్య,బెల్లి నర్సయ య్య,ఎఎన్ఎం అలివేలు,అంగన్‌వాడీ టీచర్లు దండ్రు సుజాత,మద్దెల కనకతార,ఆర్మీజవాన్ నరేష్,వార్డు సభ్యులు,అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాదిరి ప్రశాంత్,పోరెండ్ల గణేష్,ఆదూరి కళాధర్‌రాజు,రేసు వెంకన్న,సిఈఓ కత్తుల వెంకన్నతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కత్తికంటే కలం గొప్పది



పెద్దవంగర,ఆగష్టు 12, ప్రభాతవార్త

కత్తికంటే కలం గొప్పదని,కలంతో దేనినైన కదిలించగల సత్తా ఒక్క విలేకరికే ఉంటుందని సీనియర్ పాత్రికేయులు ఎలక్ట్రానిక్ మీడియా మహాబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ పెర్కోన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన 41వ జన్మదిన వేడుకలు పెద్దవంగర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలంతో దేనినైన కదిలించగల సత్తా ఒక్క విలేకరికే ఉంటుందని అది మంచి అయిన చేడు అయిన సమాజానికి తెలియజేయాలంటే ఆది ఒక మీడియా ద్వారానే సాధ్యమవుతుందన్నారు.జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం తోందర్లోనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలసి జర్నలిస్టుల సమస్యలు వివరిస్తానని తెలిపారు.పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జన్మదినాన్ని జరుపుకోవడం అనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భద్రయ్యచారి,ప్రధాన కార్యదర్శి బాలాజీ, సతీష్, రామ్మూర్తి, వేణు, యాకన్న, భాస్కర్, విక్రమ్, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## రక్తదానం చేయండి-ఆరోగ్యంగా ఉండండి

వైరా, ఆగస్ట్12,ప్రభాతవార్త:

డివిజన్ నోడల్ అధికారి డాక్టర్ కోటిరత్నం ఆధ్వర్యంలో వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వా తంత్ర వజ్రో త్సవాల్లో భా గంగా ఈ నెల17న రక్తదాన శిబిరం కలదని, కావున ఈ రక్తదాన శిబిరం విజయవంతం చేయుటకు మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపాల్ కమీషనర్, వాలంటరీ ఆర్గనైజేషన్ మెంబర్స్ సహకారంతో గ్రామ పరిధిలోని 18-45 సంవత్సరాల యువతను రక్తదానానికి మోటివేషన్ చేసి నెగిటివ్ రక్తగ్రూపు ఉన్నవారిని గుర్తించి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం చేయుటకు సహకారం అందిఇంచాలని వైరా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు కోరారు. ఎవరైనా రక్తదానం చేయవచ్చని, సేకరించిన రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉన్న బ్లడ్ బ్యాంకు వారు సేకరించి పేదలకు ఉచితంగా అందిస్తారని అన్నారు. తెలంగాణ రెడ్‌క్రాస్ సొసైటీ అనే అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యసిబ్బంది డిఈవో గోపాలకృష్ణ, నెంబర్ 9618855299ను సంప్రదిఇంచి పేరు నమోదు చేసుకోవవాలని వైద్యాధికారి నాగరాజు కోరారు.

# తొర్రూరు వార్త

## అన్నా చెల్లెల్ల అనుభందానికి ప్రతీక రక్షాబంధన్



నర్సింహులపేట, ఆగష్టు 12,ప్రభాతవార్త

అన్నా చెల్లెల్ల,అక్కా తమ్ముల్ల ఆత్మీయ ప్రేమ అనుబందాలకు ప్రతీక రక్షాబందన్ అని స్థానిక సర్పంచ్ వేముల రజితారెడ్డి అన్నారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రాక్షబందన్ వేడుకలను పురష్కరించుకుని తెరాస రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ ఆదేశాల మేరకు జి.పి కార్యాలయంలో రక్షబందన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వీరయ్య,సిసిలు బీముడు,సత్యనారాయణ,నర్సయ్య,వార్డు సభ్యులు ఉపేందర్,సిఏలుఎ సుశీల,వెంకట్రాం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

పెద్దవంగర,ఆగష్టు 12, ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సోదర సోదరిమణుల అనురాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండగలో అక్కాచెల్లెళ్లు వారి సోదరులకు రాఖీలు కట్టి,స్వీట్లు తినిపించి తమ అనురాగాన్ని చాటగా సోదరులు వారికి కనుకలను ఇచ్చారు.మెట్టినింటి నుండి పుట్టింటికి రాఖీలు కట్టేందుకు జిల్లా కేంద్రంతో పాటు పట్టణాల్లో ఉంటున్న మహిళలు మండల కేంద్రానికి పెద్దఎత్తున తరలిరావడంతో పండగ వాతావరణం నెలకొంది.రాఖీ పండుగ సందర్భంగా పాలకుర్తి దేవస్థాన అభివద్ది కమిటీ చైర్మన్‌కు మహిళ వార్డు మెంబర్లు రాఖీలు కట్టి స్వీట్లు పంచి తినిపించారు.

## మహిళ సంక్షేమానికి పెద్దపీట



పెద్దవంగర,ఆగష్టు 12, ప్రభాతవార్త

మహిళలకు,మహిళ శిశు సంక్షేమానికి పెద్దపిట వేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌నని యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని చిట్యాల గ్రామంలో వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మహిళా శిశు సంక్షేమ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పిల్లలతో కలసి రాక్షబంధన్ కార్యక్రమంలో పాల్గోన్నారు.అనంతరం పిల్లలకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.అంతకుముందు సీయం కేసీఆర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్ర పటాలకు రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులకు,అధికారులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షాలు తెలియజేశారు.

## మున్సిపల్ చైర్మన్‌కు రాఖీ కట్టిన విద్యార్థులు

వైరా, ఆగస్ట్12,ప్రభాతవార్త:

యావత్ భారతదేశం ఎంతో ప్రేమ అనురాగాలతో జరుపుకుంటున్న రక్షాబంధన కార్యక్రమంలో భాగంగా వైరా పట్టణంలోని గురుకుల పాఠశాల నందు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షాబంధన్ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడున్న చిఇన్నారులు, బాలబాలికలు, ఉపాధ్యాయులు వారికి రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారందరికీ రక్షాబంధన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాఖీలు కట్టి విఆర్ఎల వేడుకోలు

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

తమకిచ్చిన హామీలను అమలు చేయడంలో ఉదాసీనత ప్రదర్శిస్తున్న ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని గూడూరు మండలంలో విఆర్ఎలు పలువురికి రాఖీలు కట్టి వేడుకున్నారు. సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు పేస్కేలు వర్తింప జేయడంతో పాటు పలు రకాల లబ్దిని చేకూరుస్తామని ఇచ్చిన హామీలను జిఓల రూపంలో విడుదల చేయకుండా చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ గత నెల 25 నుండి విఆర్ఎలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టారు. విధులు బహిష్కరించి ఆందోళనలు, నిరసనలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గూడూరు తహసిల్ కార్యాలయం ముందు కూడా మండల విఆర్ఎలు కొనసాగిస్తున్న రిలే నిరహారదీక్షలు శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరుకున్నాయి. సమ్మె ప్రారంభించిన నాటి నుండి అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగులు దీక్షల శిబిరాన్ని సందర్శి స్తూ తమ సంఘీబావాన్ని ప్రకటిస్తు ఒడగా విఆర్ఎలు కూడా పలు రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా వారు మరో ప్రయోగం చేసారు. రక్షాబంధన్ ప్రాధాన్యతను తమకు అనుకూ లంగా మలచు కున్నారు. ఈమేరకు ఆరోజు దీక్షా శిబిరం వద్దకు వచ్చిన అధికారులకు, పౌరులకు రాఖీలు కట్టి తమకు మద్దతుగా నిలవాలని, తమ డిమాండ్లు పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్‌తో పాటు మండల జెఎసి నాయకులు, విఆర్ఎలు పాల్గొన్నారు. విఆర్ఎలు రాఖీలు కట్టినవారిలో డిటి నాగరాజు, ఆర్ఐ మల్లయ్యలు కూడా ఉన్నారు.



## కొనసాగుతున్న తీజ్ వేడుకలు

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో తీజ్ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకలు శుక్రవారం నాటికి నాల్గవ రోజుకు చేరుకున్నాయి. మండల వ్యాప్తంగా ఒకే చోట తీజ్ వేడుకలను తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ప్రక్రియను చేపట్టి ఐదేళ్లుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈసారి కూడా ఈనెల 9 నుండి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. బస్టాండ్ సెంటర్‌లో ఇందుకొరకు ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహిస్తున్నారు. తీజ్ బుట్టల్లో గోధుమ మొలకలు ఏపుగా ఎదిగే విధంగా తొలిరోజు బుట్టల్లో గోధుమలను నానబెట్టారు. ఆరోజు నుండి బంజారా సాధువులు, పూజారులు శిబిరం వద్ద ఉంటూ సాంప్రదాయరీతిలో ప్రతిరోజు గంగాజలం పేరుతో బిందెలలో నీళ్ల తెచ్చి గోధుమలు ఉంచిన బుట్టల్లో పోయడం చేస్తున్నారు. పాటలు పాడుతూ, పూజలు చేస్తూ శిబిరం వద్ద సందడి చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కూడా గూడూరుకు చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు హంసావత్ శ్రీనివాస్ ఇంటిలోని బావి నుండి డప్పు చప్పుళ్ల, నృత్యాల నడుమ బిందెల్లో నీళ్ల ఊరేగింపుగా శిబిరం వద్దకు తరలించి బుట్టల్లో చల్లారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షుడు ధర్మానాయక్, గౌరవాధ్యక్షుడు భరత్‌నాయక్, కార్యదర్శి సురేష్‌నాయక్, వాల్యానంద కన్నెగురుస్వామి, సాధువులు మాలు, రామోజీ, ప్రతే ్యక ఆహ్వానితులు స్థానిక పంచాయతి కార్యదర్శి భీమానాయక్, హెచ్‌సి బిచ్యానాయక్‌లు పాల్గొన్నారు.



## తీగలవేణి కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలి

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ప్రభుత్వం కొత్త మండలాల ఏర్పాటు ప్రక్రియను కొనసాగిస్తున్న నేపథ్యంలో మండలంలోని తీగలవేణి కేంద్రంగా ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ఎంపిటిసి సభ్యుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపిటిసిల ఫోరం కన్వీనర్ వేం వాసుదేవరెడ్డి డిమాండ్ చేసారు. తీగలవేణి చుట్టు నల్లరాతి ఖనిజ సంపద ఉందని, ఈ ప్రాంతంలోని క్వారీల ద్వారా కోట్లాదిరుపాయల టర్నోవర్‌తో వ్యాపారం నడుస్తున్నదని, గత కొన్నేళ్లుగా రాయాలిటీ రూపంలో ప్రభుత్వానికి కూడా పెద్ద మొత్తంలో ఇక్కడి నుండి ఆదాయం సమకూరుతున్నదన్నారు. మండలం ప్రస్తుతం 39 గ్రామపంచాయతీలతో విస్తరించి ఉండి దాదాపు 60వేల జనాభా ఉందని, మండల విభజన చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల నియోజకవర్గంలోని కురవి మండలం నుండి సీరోల్‌ను, కేసముద్రం మండలం నుండి ఇనుగుర్తిని విభజించి ప్రత్యేక మండలాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రమంలో గూడూరు మండలంలో తీగలవేణిని కూడా ప్రత్యేక మండలంగా గుర్తించి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రానికి, రైల్వే స్టేషన్లకు అంత్యంత సమీపంగా రోడ్డు కనెక్టివిటీ ఉందని, నాన్ ఏజెన్సీ గ్రామంగా ఉన్న తీగలవేణికి చట్టు పక్కల ఉన్న నాన్‌ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ మండ ˘లంగా ఏర్పాటు చేయాలని, దీనిపై మహబూబాబాద్ ఎమ్మెల్యే సమక్షంలో ఈనెల 11న గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కూడా తన గళాన్ని వినిపించి మండల ఏర్పాటుకు డిమాండ్ చేయడం జరిగిందన్నారు.

## చేపల చెరువుల విశయంలో జోక్యం తగదు

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

గూడూరు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘం పరిధిలో ఉన్న చేపల చెరువుల విశయంలో ఎవరి జోక్యం తగదని ఆ సంఘం అధ్యక్షుడు పాండవుల మల్లయ్య అభ్యంతరం వ్యక్తం చేసారు. మండలంలోని తీగలవేణి చేపల చెరువును అక్కడి ఆదివాసీలకే కేటాయించాలని అక్కడి ఎంపిటిసి సభ్యుడు చేస్తున్న డిమాండ్‌ను ఆయన వ్యతిరేకించారు. పూర్తి స్థాయిలో విశయం తెలుసుకోకుండా ఆదివాసీలకు, ముదిరాజ్‌లకు మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయవద్దని అన్నారు. తెలంగాణ ప్రతే ్యక రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొత్త మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసారని, ఈ క్రమంలో ఆయా పంచాయతీల పరిధిలోని చేపల చెరువులు ఎవరికి కేటాయించాలనే విశయంలో పంచాయతి పాలకవర్గాలు, అధికారులు తర్జనభర్జన పడిన నేపథ్యంలో తమ సొసైటీతో పాటు ఇతర జిల్లాలోని మరికొన్ని సొసైటీల ఆధ్వర్యంలో రాష్ట్ర హైకోర్టును ఆ శ్రయించడం జరిగిందన్నారు. కొత్త పంచాయతీలలో కూడా గతంలో ఇచ్చిన విధంగానే పాత సొసైటీలకే చెరువులు కేటాయించాలంటూ జిఓ 268 ప్రకారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీని ప్రకారం తీగలవేణి చేపల చెరువుపై ముదిరాజ్ సొసైటీకే హక్కు ఉందని, ఇది తెలుసుకోకుండా మాట్లాడడం సరైంది కాదని, తీగలవేణి ఎంపిటిసి తన డిమాండ్‌ను ఉపసంహరించుకోవాలని పాండవుల మల్లయ్య డిమాండ్ చేసారు.

## ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం రాఖీ

### రాఖీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ మాలోత్ కవిత

*చిన్నగూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

తోడబుట్టిన వారిపై ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం రాఖీ పండుగ అని దానిలో భాగంగానే శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలను కుటుంబీకులతో కలిసి సోదరసోదరీమణులు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఏ గడప తొక్కినా ఇంటి ఆడపడుచులతో కళకళలాడుతుంది. ఒక్కసారి సోదరులకు సోదరీమణులు రాఖీ కడితే ఏడాదంతా ఎంతో ఆరోగ్యంగా ఉంటారనే నమ్మకంతో దూరప్రాంతంలో ఉన్నప్పటికి రాఖీ పౌర్ణమి రోజు పుట్టింటికి వచ్చి సోదరులకు రాఖీ కడతారు. ఆ విధంగానే వివిధ గ్రామాలలో రాఖీ పండుగ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తన సోదరునికి రాఖీ కట్టి ప్రేమానురాగాలను, ఆప్యాయతలను పంచుకున్నారు.






## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*గంగారం, ఆగస్టు 12, ప్రభాతవార్త*

మండలంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. రాఖీలు కట్టేందుకు వివిధ ప్రాంతాల నుండి ఆడ౦ డుచులు తరలి రావడంలో గ్రామాలలోని కుటుంబాలన్నీ బిజీగా మారి పోయాయి. అన్ని గ్రామాల్లో పండుగ వాతా వరణం అలుము కుంది. వయ సుతో నిమిత్తం లేకుండా వృద్ధ మహిళలతో సహా తమ అన్నలు, తమ్ము లకు రాఖీలు కట్టేందుకు విచ్చేసారు. తమ సోదరు లకు రాఖీలు కట్టి సంబు రాలు జరుపుకున్నారు. సుఖ సంతోషాలతో రోజులు గడపాలని ఆశీర్వదించారు. ఆత్మీయ సోదర బంధాన్ని చాటుకున్నారు.



## కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

ప్రభుత్వం తిరిగి తమను విధుల్లోకి తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు శు క్రవారం సిఎం కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఫీల్డ్అసిస్టెంట్లు ఈ ప్ర క్రియను చేపట్టారు. సిఎం జిందాబాద్ అంటు నినదించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డితో పాటు ఎఫ్ఎల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

జిల్లాలోని మరిపెడ బంగ్లా సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీతానాగారం గ్రామ వాసి పాలకుర్తి రమేష్ కుటుంబ సభ్యులను ఆ గ్రామ యంగ్‌ఇండియా సేవాసమితి ప్రతినిధులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసారు. కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు భూక్య మంగీలాల్, సెగ్గ్రం కృష్ణ, మైదం రాజు, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో బంగారం అపహరణ

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలంలోని కొమ్ముగూడెం ప్రాంతానికి చెందిన డి. సుమలత అనే ప్రయాణీకురాలు రాఖీ పండుగ సందర్భంగా వరంగల్ వెళ్లేందుకు మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చి శుక్రవారం గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కే క్రమంలో ప్రయాణీకులతో రైల్వే ఫ్లాట్ ఫాం ఉండడం వలన నాలుగు గ్రాముల చెవి కమ్మలు ఒక ఉంగరం, సెల్‌ఫోన్ బ్యాగులోనుండి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని, డోర్నకల్ జిఆర్‌పి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పరిశ్రమల స్థాపనకు ఔత్సాహకులను ప్రోత్సహించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ పరిశ్రమలను నెలకొల్పేందుకు సంబంధిత కమిటి ప్రత్యేక కృషి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పరిశ్రమల స్థాపన కోసం దరఖాస్తులు చేసుకున్న 7 అనుమతులను పరిశీలించారు. అలాగే 17 రకాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులలో 8 దరఖాస్తులను ఆమోదం చేశారు. 4 దరఖాస్తులకు సంబంధించిన అదనపు సమాచారం సత్వరమే అందించాలని ఆదేశించారు. మరో 4 అనుమతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. టీ ఫ్రైడ్ పథక ం కింద దరఖాస్తు చేసుకున్న ఎస్సీ 17, ఎస్టీ 61 మొత్తంగా 78 దరఖాస్తులను రాయితీ కొరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఉపాధి పథకం, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటి



సమావేశంలో ప్రస్తుత పథకంలో చేస్తున్న మార్పులను జనరల్ మేనేజర్‌చే కమిటీ సభ్యులకు తెలియపర్చారు. ప్రాజెక్టు వ్యయం పరిశ్రమలకు అయితే రూ.25లక్షల నుండి 50లక్షల వరకు, సేవా రంగానికి రూ.10లక్షల నుండి 20లక్షల వరకు పెంచడం జరిగిందని, కొత్తగా చేర్చిన ప్రాజెక్టులను నిరుద్యోగ 0 యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో డీఆర్డీవో పీడీ రాంరెడ్డి, పరిశ్రమల జనరల్ మేనేజర్ రమేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు వెంకన్న, కొర్నేలియస్, ఆర్టీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు రాఖీ కట్టిన విద్యార్థులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రజలు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలలో జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు.ఈ మేరకు విద్యార్థినులు కలెక్టర్‌కు రాఖీ కట్టి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలుచేశారు. విద్యార్థులందరు కలిసి మెలిసి ఉండాలని, ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థినులకు కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిని జయంతి, పౌర సరఫరాల అధికారిని రోజారాణి కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌కు రాఖీ



కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండలంలో పెనుమార్పులు

## గోడదూక దూకడానికి సిద్ధమౌతున్న జడ్పిటీసి..?
## ఎదురులేదన్న నేతను కనుమరుగు చేయడానికి ముమ్మర ప్రయత్నాలు
## నియోజకవర్గంలో కాక పుటిస్తున్న రాజకీయ వేడి
## నియోజకవర్గంలో అసమ్మతి నేతల జోరు

**నర్సింహులపేట,ఆగష్టు 12,ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గంలో పాలకపార్టీకి చెందిన అసమ్మతి నేతలు,తమకు ఎన్ని రోజులున్నా ప్రధాననేత తమను ఎదుగనివ్వడనే అసమ్మతితో ఉన్న నేతలు ఇప్పుడు రాజకీయ ఎదుగుదలకు తమకు అవకాశం కల్పించే పార్టీలకోసం ఎదురు చూస్తున్నారు.ఈ క్రమంలో నరి ్సంహులపేట మండలంలో గోడదూకడానికి గులాభి నేతలు గోడదూకడానికి సిద్ధం అవుతున్నారనే వార్తలు మండలంలో సంచలం సృష్టిస్తున్నారు.నియోజకవర్గంలో రాజకీయం నిమురుగప్పిన నిప్పులా రాచుకుంటుంది.ఇలా నిప్పుల కుంపటినుండి వచ్చిన వార్తే మండలానికి చెందిన జడ్పిటీసి అధికార పార్టీకి చెందిన ప్రస్తుత జడ్పిటీసి భూక్య సంగీత రమేష్‌నాయక్. వివరాల్లోకి వెళితే భూక్య సంగీత రమేష్‌నాయక్ మండలంలో ఇప్పటికే రెండుసార్లు జడిటీసిగా, ఒక్కపారి ఎంపిటీసిగా ఎన్నికై తమ వ్యక్తిగత బలం ఏమిటో నిరూపించుకున్నారు.బలమైన నేతగా ఉన్న భూక్య సంగీత రమేష్‌నాయక్ గతంలో తాను రెండు సార్లు జడ్పిటీసిగా ఎంపిక కావడంతో,ఈ సారి జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి ఎస్టీ కెటగిరి రిజర్వ్‌డ్ ఐనందునా,తనకు కావాలని గట్టి ప్రయత్నం చేసిన క్రమంలో తాను ఆశించిన జిల్లా పరిషత్ చైర్మెన్ దక్కపోవడంతో నిరాశతోనే పార్టీలో కొనసాగుతున్నారు.ప్రస్తుతం వచ్చే ఎన్నికల్లోనైనా తాను అనుకున్న కళ నేరవేరాలంటే పార్టీ మారడానికి మించిన



ప్రత్యున్మయం లేదని బావించిన తాను జాతీయ పార్టీలోకి వెళ్ళనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఐతే పార్టీ మారడానికి సమాలోచనలు,చేస్తూ పార్టీ మారడానికి సిద్ధం అవుతున్నప్పటికి జాతీయ పార్టీలైనా బిజెపి వైపా,కాంగ్రేస్ వైపా అన్న విషయంలోకి వస్తే బిజెపి పార్టీలోకే ఎక్కువశాతం మొగ్గ చూపుతున్నట్లు సమాచారం,ఏది ఏమైనా త్వరలో ఏపార్టీలోకి వెళ్తారో వేచి చేడాల్సిందే.

# ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత దేశానికి స్వాతం త్ర్యం వచ్చి ఈ నెల 15వ తేది వరకు 75వ సంవత్సరం సందర్భంగా ప్రజలు సంతోషంగా స్వాతంత్ర వప్రజోత్సవాలు ఘనంగా ప్రజలకు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా నర్సంపేట పట్టణంలో తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుల ప్రముఖ ముస్లిం నాయకులు, షేక్ జావిద్ అధ్యక్షతన అంబేద్కర్ సెంటర్లో ఉదయం 10 గంటలకు వజ్రోత్సవ కార్యక్రమం జాతీయ జెండాలతో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్థానిక ఎస్ఐ బొజ్జ రవీందర్‌సార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముస్లిం సోదరులు 75వ సా ంతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలను జరపడం చాలా సంతోఖరమన్నారు. భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగినిటవంటి గొప్ప దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జామా మజీద్ కమిటీ అధ్యక్షులు నబీసాబ్, మోహబూబలి, సయ్యద్, జావిద్,నర్సంపేట పట్టణ మదర్సా బాధ్యులు ముక్తి గౌసూద్దీన్ అయుం, మహమ్మద్ సందాని రబ్బాని తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సమైక్యత రక్షాబంధన్

## సబ్ జైలులో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం, సబ్‌జైలులో జాతీయ సమైక్యతా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె. శశాంక, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌లకు వికలాంగులు, బాలసదనం పిల్లలు, బంజారా సేవాసమితి, విద్యాలయ పిల్లలు, ట్రాన్స్‌జెండర్లు రాఖీలు కట్టారు. జిల్లాలోని బయ్యారం, నెల్లికుదురు, కేసముద్రం, తాళ్లపూసపల్లి ప్రాంతాలకు చెందిన వికలాంగులు కలెక్టర్‌కు రాఖీలు కట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్నాచెల్లెల, అక్కాతమ్ముల అనురాగ బంధానికి, ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ అన్నారు. రక్షాబంధన్ వేళ వయస్సుతో సంబంధం లేకుండా కులమతాలు, బీద గొప్ప అన్న బేధం లేకుండా సోదరులు చల్లగా ఉండాలని, సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి పండుగలను జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, మహిళా శిశుసంక్షేమ ఇంచార్జి అధికారి నర్మద, సిడబ్ల్యుసి చైర్మన్ నాగవాణి, డా॥ పరికిపండ్ల అశోక్, బ్రహ్మకుమారి సుజాత, శివరంజని, యుగంధర్, సబ్ జైల్ సూపరింటెండెంట్, తదితరులు ఉన్నారు.

# ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం రాఖీ

## రాఖీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ మాలోత్ కవిత



**చిన్నగూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

తోడబుట్టిన వారిపై ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం రాఖీ పండుగ అని దానిలో భాగంగానే శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలను కుటుంబీకులతో కలిసి సోదరసోదరీమణులు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఏ గడప తొక్కినా ఇంటి ఆడపడుచులతో కళకళలాడుతుంది. ఒక్కసారి సోదరులకు సోదరీమణులు రాఖీ కడితే ఏడాదంతా ఎంతో ఆరోగ్యంగా ఉంటారనే నమ్మకంతో దూరప్రాంతంలో ఉన్నప్పటికి రాఖీ పౌర్ణమి రోజు పుట్టింటికి వచ్చి సోదరులకు రాఖీ కడతారు. ఆ విధంగానే వివిధ గ్రామాలలో రాఖీ పండుగ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తన సోదరునికి రాఖీ కట్టి ప్రేమానురాగాలను, ఆప్యాయతలను పంచుకున్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరాలి

## జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

**ప్రభాతవార్త కల్చరల్, జనగామ :** ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగిరే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశించారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని ప్రతి ఇంటికి జాతీయ జెండాలను అందజేయడం జరిగిందని అందించిన జాతీయ జెండాలు ఇండ్లపై ఎగిరే విధంగా చూడాలన్నారు. ఈనెల 22వ తేదీ వరకు నిరంతరాయంగా జెండాలు ఎగురుతూనే ఉండాలన్నారు. అలాగే ఈ వజ్రోత్సవాలను పురస్కరించుకొని నేడు చేపట్టే ఫ్రీడమ్ ర్యాలీని జనగామ ప్రధాన కూడలి బస్టాండ్ నుండి బతుకమ్మ కుంట వరకు నిర్వహించడం జరుగుతుందని ర్యాలీలో విద్యార్థులు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ స్కౌట్స్, గైడ్స్, ఉద్యోగులు ప్లకార్డులతో జాతీయ పతాకాలను చేతపట్టుకొని ర్యాలీని విజయవంతం చేయాలని సూచించారు.